
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www corporatecommerce.in

CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 8 | ది. 2-3-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

నాలుగోసారి సీఎంను.. ఏం చేయాలో దిక్కు తోచట్లేదు

చిత్తూరు,మార్చి 1 (వార్తాప్రభ) : ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఇప్పటికే పలు హామీలను అమలు చేసిన విషయం తెలిసిందే. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచుతామని చెప్పిన విధంగానే పెన్షన్లు పెంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఒకటో తేదీనే రాష్ట్రంలోని పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లా లోని గంగధార నెల్లూరులో పర్యటించారు. ఈ తరుణంలో సీఎం చంద్రబాబు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. అడవి పందులు తిన్నంత తిని పంటలను తొక్కేసి పోతాయని, ఐదేళ్ల వైసీపీ పాలన ఇలాగే సాగిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. 2014-19 కంటే ఎక్కువ చేస్తానని ప్రజలంతా అనుకుంటున్నారు. కానీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి అర్థమైంది. ఆర్థికంగా లోతైన గోతులున్నాయి. నాలుగోసారి సీఎం చంద్రబాబు అయిన నాకే ఏం చేయాలో దిక్కుతోచట్లేదు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారం లోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9శాతం వృద్ధి రేటు సాధించామని తెలిపారు. వైసీపీ హయాంలో రోడ్లన్ని గుంతలమయమైతే తాము మరమ్మతులు చేస్తున్నమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. సంపద ఎలా సృష్టించాలనే దానిపై నిత్యం ఆలోచిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తెస్తామని చెప్పారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నా అని తెలిపారు.

"ఆమె జైలులోనే ఉండనివ్వండి, బరువు తగ్గుతుంది"..

న్యూఢిల్లీ ,మార్చి 1 (వార్తాప్రభ) : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేలా ఎం త్రివేది ఒక కేసు విచారణ సందర్భంలో కీలక వ్యాఖ్యలు చేశారు. నిందితురాలిగా ఉన్న ఒక మహిళ బెయిల్ పిటిషన్‌ని ఫిబ్రవరి 27న ఆమె విచారిస్తున్న సందర్భంలో.." మహిళ బరువు తగ్గేందుకు ఆమెను కస్టడీలో ఉంచండి" అంటూ వ్యాఖ్యానించారు. నిందితురాలు అధిక బరువుతో బాధపడుతోందని, ఆమె తరుఫు న్యాయవాది కోర్టుకు చెప్పిన సమయంలో న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేసారు.

'ఇది ఉపశమనం కోసం కారణం కావాలా..?" అని న్యాయమూర్తి ప్రశ్నించారు. న్యాయవాది తన క్లయింట్ తరపున వాదిస్తూ.. ఆమె అధిక బరువుతో ఉందని చెప్పాడు. దీనికి న్యాయమూర్తి బేలా త్రివేది మాట్లాడుతూ.. "ఇది ఉపశమనం పొందేందుకు కారణం కావాలా..? అని అడిగారు". ఇందుకు న్యాయవాది మాట్లాడుతూ.. "నా ఉద్దేశ్యం ఆమెకు బహుళ వ్యాధులు ఉన్నాయి" అని చెప్పారు. దీనికి జస్టిస్ త్రివేది మాట్లాడుతూ.. "ఆమెను కస్టడీలోనే ఉండనివ్వండి, తద్వారా బరువు తగ్గుతుంది." అని చెప్పారు. జస్టిస్ బేలా ఎం. త్రివేది గతంలో కూడా వార్తల్లో నిలిచారు. మే 2024లో జరిగిన విచారణలో, బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు చేపట్టకూడదని సూచించారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకూడదని, ఇది హైకోర్టులతో ముగియాలని, సుప్రీంకోర్టు బెయిల్ కోర్టుగా మారిందని ఆమె అన్నారు. ఆగస్టు 31, 2021న, జస్టిస్ త్రివేది సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. జస్టిస్ బీవీ నాగరత్న, హిమా కోహ్లీలతో పాటు నియమితులయ్యారు. ఒకేసారి ముగ్గురు మహిళా న్యాయమూర్తులు సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందడం ఇదే మొదటిసారి. సీనియారిటీ ప్రకారం, జస్టిస్ త్రివేది సుప్రీంకోర్టు చరిత్రలో 11వ మహిళా న్యాయమూర్తి గారు.

తీన్మార్ మల్లన్న సంచలన నిర్ణయం!

● బీసీ సంఘాలతో భేటీ అనంతరం కీలక ప్రకటన...?

హైదరాబాద్,మార్చి 1 (వార్తాప్రభ) : కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు పడటంతో రాష్ట్ర రాజకీయాల్లో తీన్మార్ మల్లన్న అంశం చర్చనీయాశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్నారన్న కారణంతో సస్పెండ్‌కు గురైన మల్లన్న రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది హాట్ టాపిక్‌గా మారింది. గత కొంత కాలంగా బీసీ నినాదంపై పని చేస్తున్న తీన్మార్ మల్లన్న ఈ అంశంలోనే ఓ సామాజిక వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై విమర్శలు చేయడంతో కాంగ్రెస్ పార్టీలో వేటు ఎదుర్కొన్నారు. దీంతో ఆయన సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించబోతున్నారా..? అనేది ఆసక్తిగా మారింది. లేకుంటే ఏదైనా పార్టీలో చేరుతారా అన్నది ఆసక్తిగా మారింది.

ఏపీలో వాహనదారులకు భారీ షాక్!..

హైకోర్టు చెప్పింది సరే సామాన్యుడు పరిస్థితి ఏంటి?

(యేమినేనీ వెంకట రమణ)

విజయవాడ,మార్చి 1 (వార్తాప్రభ) : హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే వారితో పాటు వెనుక సీట్లో కూర్చొన్న వారికి సైతం వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి 2 వేలు, రెండోసారి 4 వేలు జరిమానా విధిస్తారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5 వేలు జరిమానా కట్టాల్సి ఉంటుంది.పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే 1500 జరిమానా ఉంటుంది. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ వాడితే తొలి సారి 1500, రెండోసారి 10 వేలు జరిమానా విధిస్తారు. ఆటోవాలా లు యూనిఫాం లేకుండా వాహనం నడిపితే తొలిసారి 150, రెండో సారి 300 జరిమానా విధిస్తారు. వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకో కుండా నడిపితే తొలిసారి 2 వేలు, రెండోసారి 5 వేలు జరిమానా విధిస్తారు.అతి వేగంగా వాహనం నడిపితే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. బైక్ పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే వెయ్యి రూపాయలు జరిమానా ఉంటుంది. వాహనాల రేసింగ్, వేగం పెంచే ప్రయత్నాలు చేస్తే తొలిసారి 5 వేలు, రెండోసారి 10వేలు జరిమానా విధిస్తారు.

గౌరవ హైకోర్టు చెప్పింది.. కోర్టు చెప్పిందని పోలీసులు పని చేయడం మొదలు పెట్టారు.... మరి హైకోర్టు చెప్పేవరకూ పోలీసులు ఏం చేసినట్టు.సరే ఈ విషయం కాస్త ప్రక్కన పెట్టి ఆలోచిద్దాం. ట్రాఫిక్ పోలీసులు మార్చి 1 నుంచి ట్రాఫిక్ జరిమానాలు ప్రకటించారు.అసలు సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటిని చెల్లించగలరా....? పోలీసు అధికారులు ఒక్కసారి ప్రజల స్థానంలో ఉండి ఆలోచించండి. నిజమే మీ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉండాలి. అప్పుడే క్రమశిక్షణ ఉంటుంది అనేది మీ భావన. కానీ సామాన్య,మధ్యతరగతి ప్రజలు మీరు విధించే జరిమానా కట్టగలిగే స్థోమత లో ఉన్నారా..? లేదా..? ప్రభుత్వం చెప్పినట్టు ప్రజల సగటు ఆదాయం 2 లక్షలు అనుకొనే భ్రమలో ఇంతంత జరిమానాలు విధిస్తున్నారా..? ఈ రోజు ప్రతి ఒక్కరికి ద్విచక్రవాహనం అవసరం. కానీ అదే సమయంలో పోలీసులు పేర్కొన్న వాటిల్లో ఏదో ఒకటి ప్రతి ఒక్కరి దగ్గర ఉండదు. అలాంటప్పుడు ప్రతి ఒక్కరు జరిమానా ఏదో రూపంలో కట్టాల్సిందే. "హైకోర్టు హెల్మెట్ అలవాటు చేయమని చెప్పింది. ఇంత భారీగా జరిమానాలు వేయమని ఎక్కడా చెప్పలేదు". నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి రోడ్లలో హేల్మెట్ తప్పనిసరి చేస్తే బాగుండేది. అలాకాకుండా కనీసం 10 కిలోమీటర్లు కూడా స్పీడ్ నడపటం సాధ్యపడని మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లమీద కూడా హెల్మెట్... హెల్మెట్... అంటూ ఏకంగా వెయ్యి రూపాయలు చలానా అంటే ఎలా..? అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి

ఏపీలో వాహనదారులకు పోలీసు శాఖ షాకిచ్చింది. మోటారు వాహనాల చట్టం అమల్లో ఉన్నప్పటికీ అందులో నిబంధనల్ని పాటించకుండా యథేచ్ఛగా రహదారులపై వాహనాలు నడుపుతున్న వారిపై కొరడా ఝుళిపించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు తాజాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను చూపిస్తున్నారు. దీంతో ఇక నుంచి ఏపీలో వాహనాలు నడిపేవారు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ సహా అన్ని పత్రాలు, హెల్మెట్ తీసుకుని వెళ్లాల్సిందే. రాష్ట్రంలో రహదారులపై వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ నిబంధనలపై అవగాహన కల్పించామని, మార్చి 1 నుంచి భారీ జరిమానాలు తప్పవని పోలీసులు ప్రకటించారు. అంతే కాదు ఏ నిబంధన ఉల్లంఘిస్తే ఎంత జరిమానా విధిస్తారో కూడా వివరాలు వెల్లడించారు.

పోలీస్ పెద్దలు ఆలోచించాలి.... అవసరమైతే గౌరవ కోర్టుకు వాస్తవాలు చెప్పవలసిన అవసరం ఉంది.... యాక్సిడెంట్లు ఎక్కడ ఏ ప్రాంతంలో ఎక్కువగా అవుతున్నాయి. హేల్మెట్ లేకపోవడం వల్ల ఏ ప్రాంతంలో ప్రమాదంలో మరణిస్తున్నారు... ఒకసారి గమనించవలసిన ఉంది. మనం సింగపూర్ లో కూడా లేము. నిబంధనలు పెట్టి జరిమానా విధించడానికి. సింగపూర్ లాంటి చోట్ల ప్రజల ఆర్థిక స్థితి బాగుంటుంది. ఆ దేశం నిర్మాణం నుంచి అన్ని విషయాల్లో క్రమశిక్షణ తో మొదలైంది. మన దేశం, మన రాష్ట్రాలు అలా కాదు. వెనుకబాటు తో ప్రారంభం అయ్యాయి. నేటికీ ప్రజల జీవితాలు గొప్పగా లేవు. ఆర్థిక పరిస్థితులూ గొప్పగా లేవు.కొన్ని ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ ఉద్యోగి మినహా మరెవరి ఆర్థిక పరిస్థితి బాగుందో చెప్పండి. ఇంత జరిమానాలు చెల్లించే స్థితిలోనే సంపాదన లేనప్పుడు రోడ్డు మీదకు టూవీలర్స్ మీద తిరగడం కూడా చాలా కష్టం. పోలీసులు ప్రకటించిన జరిమానా లు కట్టడం కన్నా టూవీలర్స్ అమ్ముకొని కాళ్ళకు పని చెప్పడమో లేదా బస్సుకు వెళ్లడమో బెటర్ అనిపిస్తుంది. సరే ఇక్కడే ఒక్క విషయం ఆలోచిద్దాం... కొందరు యువకులు బైక్స్ మీద చేసే వెకిలి చేష్టలు అరికట్టారా...? స్పీడ్ డ్రైవింగ్ నియత్రించారా..? ఇష్టారీతిన నెంబర్ ప్లేట్ వాడటం అరికట్టారా..? వెరైటీ హారన్స్ అపగలిగారా..?యువకులకు బైక్ లు కొనిచ్చి రోడ్ల మీదకు పంపినవారి పట్ల చర్యలు తీసుకున్నారా...?. లేదు కదా.. బెజవాడలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సక్రమంగా జరుగుతున్నదా...? బందరు రోడ్డులో షోరూమ్ ల ముందు పార్కింగ్ లను షాపు యజమానులకు ఇచ్చేశారు.చెన్నుపాటి బంక్ దగ్గర ఒక మాల్ కు సర్వీస్ రోడ్డు రాసిచ్చేశారు. ఫుడ్ కోర్ట్ రోడ్డు ప్రయాణానికి అనుకూలమా..? కంకర రాళ్లతో రోడ్డు వేసి దానిపై వాహనాలు వెళ్ళాలా..? విఐపి లు వచ్చేప్పుడు ట్రాఫిక్ ఎంతసేపు అపుతున్నారో ఆలోచించారా..? బైక్ లపై వైసీపీ, టీడీపీ, జనసేన , పోలీస్, ప్రెస్, పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా బోర్డులు తీయించారా..? కార్లకు బ్లాక్ ఫిలిమ్ రూల్ వచ్చి ఎంతకాలం అయ్యింది..? వాటిని తొలగించారా..? రోడ్ల ప్రక్కన ఇడ్లీ బళ్ళు, ఫ్రూట్ బళ్ళు లేకుండా ఎందుకు చేయరు..? ఇవన్నీ ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగమే కదా..!.ఇవన్నీ నియంత్రించకుండా ఎలా సార్..?.బందరు రోడ్డుకు ప్యారలర్ రోడ్ ఉందా..?.ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి ఆక్రమణలు వల్ల ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తం కాదా..? పడవల రేవు వంతెన వద్ద చేపల మార్కెట్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేవా..? నవరంగ్ రోడ్డు,మ్యూజియం రోడ్డు లో ట్రాఫిక్ నిబంధనలు అమలు అవుతున్నాయా చెప్పండి.

హైవే వెంట రాంగ్ రూట్ నియంత్రణ జరుగుతున్నదా నగర పోలీసు అధికారులు..ఆలోచించండి.. ప్లీజ్....

సామాన్యుడి ఆదాయం పెరగలేదు. మీరు ఇంత జరిమానా వేస్తే చాలా కష్టం సార్. సగటు కుటుంబ ఆదాయం పెరగలేదు. మీరు చెప్పిన వాటిల్లో ఎదో ఒకటి లేకుండా బైటకు వస్తే జరిమానా కట్టాలి.అంత డబ్బులు మా దగ్గర లేవు. జైలు లో పెట్టండి. అదే ప్రజల ముందు ఉన్న ఒకే ఒక మార్గం..!.
అధికారులు,శాసనకర్తలు ఆలోచించాలి మరి.

కార్యకర్తలను చూస్తే నాకు కొండంత ధైర్యం

● 8 నెలలుగా పాలనలో బిజీ అవ్వడంతో మీతో సమావేశం కాలేకపోయాను...కార్యకర్తలతో సమావేశం సంతోషిన్నిచ్చింది ● జీడీ నెల్లూరు నియోజకవర్గ నేతలు, కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● పార్టీ కార్యక్రమాలు, నేతల పనితీరుపై కార్యకర్తల సమావేశంలో ఓపెన్ డిబేట్

జీడీ నెల్లూరు,మార్చి 1 (వార్తాప్రభ) : 'కార్యకర్తలను చూస్తే నాకు కొండంత ధైర్యం వస్తుంది. 8 నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యాను...అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయాను. మళ్లీ కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉంది. 30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా...ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచం గురితప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వైనాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటినుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈ సారి మనం పగడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలదుగాగానీ, వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం.' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జీడీ నెల్లూరులో పేదల సేవలో కార్యక్రమం అనంతరం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు.

2004, 2009లో కార్యకర్తల అసంతృప్తి వల్లే ఓడిపోయాం..

'దేశంలో ఎక్కడా ఇలాంటి విజయం రాలేదు. దీనికి కారణం 5 ఏళ్ల పాటు ప్రజలు, కార్యకర్తలు నరకం చూడటం. శనివారం వస్తే ఎక్కడ ప్రొక్లెయిన్ వస్తుందో, ఏ నాయకుడు అరెస్టు అవుతారో తెలియలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని యంత్రాంగం టీడీపీకి ఉంది. దీనికి నేను చాలా గర్వపడుతున్నా. నేను రుణపడి ఉన్నానంటే అది పార్టీ కార్యకర్తలకే. అందుకే మీ రుణం తీర్చుకుంటానని చెప్తున్నా. ఇందుకు మీ సహకారం కూడా అవసరం. 2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నాం. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు. 2014-2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు...కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.' అని అన్నారు.

నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు.. 'మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈ సారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. పొలిటికల్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. పంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కమిటీ, అనుబంధ కమిటీలు ఉన్నాయి. ఎన్నికల్లో గెలవడానికి కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలను తీసుకొచ్చాం. సోషల్ రీ ఇంజనీరింగ్ వల్ల ఘన విజయం సాధించాం. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. టీడీపీకి ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ ఉంది. పార్టీలో ఉండే సీనియారిటీని కూడా అందరూ గుర్తుంచుకోవాలి. పార్టీ కోసం ఎప్పటి నుంచో పనిచేసి ఆస్తులను పోగొట్టుకున్నవాళ్లు ఉన్నారు. పార్టీకి మరింత యువత బలం కావాలి. మొన్నటి ఎన్నికల్లో ఎక్కువ మంది యువతకు ప్రాధాన్యత ఇచ్చాం. 120 మంది ఓటర్ల కోసం కొత్తగా తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారథిగా నేను కూడా ఉంటాను. పదవుల నియామకాల్లో పార్టీకి సేవ చేసిన వారికే ప్రాధాన్యం ఉంటుంది.

నిరంతర పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

● క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మార్చి 1 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిరంతర పటిష్ట పర్యవేక్షణతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డి. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ అర్బన్ పరిధిలోని మధురానగర్, మధ్యకట్ట ప్రాంతంలో పర్యటించి ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శనివారం ఉదయం ఏడు గంటలకు పంపిణీని ప్రారంభించి, 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేస్తున్నారన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు పూర్తిస్థాయిలో పంపిణీకి కృషిచేయడం జరుగుతోందని.. ఇంకా ఎవరైనా మిగిలియుంటే మూడో తేదీలోగా పూర్తిచేయనున్నట్లు వివరించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

దస్తావేజు పోయినది

విజయవాడ టౌన్, కృష్ణలంక, మెట్ల బజారు, రామాలయం కాంపౌండు, దోరు నెం.41-4-19 కావురస్తులు చెరువు సీతారామయ్య గారి కుమారుడు చెరువు దక్షిణమూర్తి అను నేను ది.25-02-2025వ తేదీన మా ఇంటివద్ద నుండి గవర్నర్‌పేట, బీసెంటురోడ్డుకు జిరాక్సు నిమిత్తం వెళ్లచుండగా కవర్‌లో ఉంచిన మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో నెం.998/2010గా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ సేల్‌డీడ్ మరికొన్ని కాగితములు కలిగిన కవర్ జారిపడిపోయినది. వెంటనే పరినర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, నదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9000464643, 9963224646

తిరువూరు నియోజకవర్గ అపర భగీరథుడు ఆయన

విస్సన్నపేట,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో బి జె ఆర్ నగర్ లో మంచినీటి సమస్యను పరిష్కరించమని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ను కోరటంతో ఆయన ఆదేశాలతో బిజేఆర్ నగర యూత్ స్పందించి 72 గంటలలో త్రాగునీటి సమస్య పరిష్కరించడం జరిగినట్లు మీడియా సమావేశంలో యువత తెలిపారు. ఆడపడుచులు సుదీర్ఘ కాలంగా సమస్య పరిష్కారం కాక పడుతున్న ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించిన తిరువూరు నియోజకవర్గం అపర భగీరథుడు కొలికపూడి శ్రీనివాసరావు అని ఆడపడుచులు కొనియాడుతున్నారు.

వికాస్ ఫ్రాంగణ ఎంపికలకు 56 మంది ఎంపిక

విస్సన్నపేట,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక వికాస్ ఫార్మసీ ప్రాంగణ ఎంపికలలో బయోలాజికల్ ఇ- యూనిట్ హైదరాబాద్ నిర్వహించిన ఇంటర్వ్యూలో 56 మంది ఎంపికైనట్లు వికాస్ విద్యా సంస్థల అధినేత నరేంద్ల నర్సిరెడ్డి మీడియా సమావేశం తెలియజేశారు. మూడవ తేదీన బహుళ జాతీయ ఔషధ సంస్థ జడోస్ ఆధ్వర్యంలో బీఫార్మసీ ఎం ఫార్మసీ పాలిటెక్నిక్ ఐటిఐ ఎంఎస్సీ మైక్రో బయాలజీ అతి త్వరలో ప్లేస్మెంట్స్ కొరకు ఇంటర్వ్యూ ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సుధీర్ రెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసరావు కె రమేష్ బి తిరుమలేశ్వర్రావు డాక్టర్ వెంకట్ జి వీరబాబు పాల్గొన్నారు.

దంతాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యానికి పరమపద సోపానం - డాక్టర్ దినేష్

విస్సన్నపేట,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని పుట్రెల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నూజివీడు శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ దినేష్ ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు బాల్యం నుండే దంతాలు పరిరక్షణపై అవగాహన పొందాలని ప్రతి రోజు ఉదయం సాయంత్రం రెండు పర్యాయాలు దంత పరిశుభ్రత అవసరమన్నారు. నోటిలో పినీసులో పెన్నులు పెట్టడం వలన దంతాలు పటిష్టత దెబ్బతింటాయన్నారు. దంతాల పరిరక్షణ సంపూర్ణ ఆరోగ్యానికి పరమపద సోపానాలు అన్నారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎం సౌభాగ్యమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి లితీష్ ఆర్థిక సహాయం

మైలవరం,మార్చి 1 (వార్తాప్రభ) : మైలవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త దద్దనాల గోపాలరావు శనివారం ఉదయం ఆకస్మికంగా చనిపోయారు. గోపాల్ రావు చనిపోయారన్న విషయం తెలుసుకున్న తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ తక్షణమే తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ తక్షణమే స్థానిక పార్టీ నాయకుల తో కలిసి గోపాలరావు మృతదేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.పార్టీ గోపాలరావు కుటుంబానికి సహాయ, సహకారంగా ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో లంక లితీష్ తన సొంత నిధుల నుంచి మృతుడు గోపాలరావు కుటుంబానికి రూ.5000 లు ఆర్థిక సహాయం అందజేశారు.లితీష్ వెంట తెలుగుయువత,తదితరులు ఉన్నారు.

కె.వి.ఆర్. పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

పెనుగంచిప్రోలు, మార్చి 1 (వార్తాప్రభ) : మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి గుడేటి జీవన్ రావు శనివారం నాడు పాఠశాలకు పది కంప్యూటర్లను అందజేశారు.ప్రధానోపాధ్యాయురాలు కే జలజకు ఆయన కంప్యూటర్లను పాఠశాల ఉపాధ్యాయుడు తన మిత్రుడు బాణావతు రాము నాయక్ ద్వారా అందజేశారు. గుడేటి జీవన్ రావు ఆశా కుటీర్ అనే స్వచ్ఛంద సేవా సంస్థలు స్థాపించి వృద్ధులు, వికలాంగులు, అనాధలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాల అవసరాలను గుర్తించి గ్లోబల్ డేటా సంస్థ ద్వారా ఈ కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జీవన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ , జామా మోహనరావు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు సుదీర్ఘకాలం ఉపాధ్యాయులుగా పనిచేసిన చార్లెస్ కృపానందం దంపతుల కుమారుడైన జీవన్ రావు పాఠశాలకు అందించిన సేవల పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

గట్టు పైకి వాహనాలు ఆలోచన మహోన్నతమైనది

విసన్నపేట,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో కొండపర్వ గ్రామంలో 17 91 సంవత్సరంలో గొట్టిపూళ్ల పుల్లయ్య కొండయ్యలు గుట్ట పైకి వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో ఆనాడు వేద పండితులు శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి శంకుస్థాపన చేసి శివలింగ రూపుడైన మల్లయ్య స్వామిని ప్రతిష్టించడం జరిగింది. ఆనాటి నుంచి నిన్న మొన్నటివరకు ఒక మహాశివరాత్రి వరకు గట్టు ఎక్కేందుకు ఉన్న 18 వందల మెట్లు ఎక్కి దర్శించుకున్న వారు మరో సంవత్సరం ఎక్కగలరో లేదో అనే అనుమానాలు ఉండేవి. ఆ మల్లయ్య స్వామి కృఎతో గొట్టిపూళ్ల వంశీకులు కొండపర్వ గ్రామ సర్పంచ్ గా రమేష్ బాబు, నరసింహారావు (బుచ్చినాయన), చంద్రశేఖర్ తదితరులు ట్రస్టీలుగా ఉన్న సమయంలోనే టిడిపి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేణుగోపాలరావు 90 శాతం వాహనాలు గట్టు పైకి వెళ్ళే విధంగా భక్తుల దర్శనార్థం కొండను తోలచడం జరిగింది. జీవితంలో తాము గట్టు ఎక్కగలమా అని అనుకున్న వాళ్లు కూడా వాహన సౌకర్యంతో స్వల్ప ఆరోగ్య ఇబ్బందులు ఉన్న వారు కూడా 50 ప్లస్ వయస్సు ఉన్నవారు సైతం శివయ్య స్వామి దర్శనం చేర్చుకోగలుగుతున్నారంటే అది నిజంగా మధురమైనది మరువలేనిది మహోన్నతమైన వరమనే చెప్పాలి. అయితే ఇంజనీరింగ్ సిబ్బంది సహాయ సహకారాలతో గట్టును ప్లాన్ ప్రకారం మట్టి తొలగించి ఉంటే ఆకర్షణీయంగా ఉండేదని ఎక్కువ మట్టి తొలగించే పరిస్థితి ఉండదని కొందరంటున్నారు. భవిష్యత్ కాలంలో గట్టును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు నేరుగా గట్టు పైకి రెండు పక్కల శివలింగాకారంలో వాహనాలు రాకపోకలు జరిగే విధంగా భక్తసులబుడైన మహదేవుడు రూపుడైన మహేశ్వరుడు నడిపిస్తాడని కోరుకుందాం అని సర్వత్రా అనుకుంటున్నారు.

అమరుల త్యాగం వృధా కాదు..

● ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ

గన్నవరం, మార్చి 1 (వార్తాప్రభ) : మాదిగ అమర వీరుల దినోత్సవం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గన్నవరంలోని తాలూకా సెంటర్ లోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట మాదిగ అమరవీరుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించిన రోజు మాత్రమే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యం కోసం ఎంతోమంది మాదిగలు తమ విలువైన ప్రాణాలను అర్పించారని వారి త్యాగాలు వృధా కానీయరాదని తెలిపారు.ఈ సందర్భంగా మార్చి 1 న ప్రతి ఏటా రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు ఎస్సీ వర్గీకరణ త్వరలోనే చేస్తారనే విశ్వాసం మాదిగ జాతికి ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ పై విద్యా, ఉద్యోగ , రాజకీయ, సంక్షేమ రంగాల్లో అధ్యయనానికి నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తన నివేదికను వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. వర్గీకరణ అమలయ్యేంతవరకు ఎలాంటి ఉద్యోగ భర్తీల నోటిఫికేషన్లు విడుదల చేయరాదని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగస్తులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు వర్గీకరణ అయ్యేంతవరకు నిలుపుదల చేయాలని కోరారు. సుప్రీంకోర్టులో వర్గీకరణ పై విచారణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ ను నియమించకుండా నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి మాదిగలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. గతంలో వర్గీకరణ చేసింది చంద్రబాబు నాయుడు మరల చేయబోయేది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని తెలిపారు. అందుకు మాదిగ జాతి చంద్రబాబు నాయుడుకు ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎంఎస్పి ఇన్చార్జి మంద వేణు మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి దేవరపల్లి విక్టర్ బాబు, ఎంఆర్పిఎస్ గంగవరం మండల ఇంచార్జ్ కోటా కృష్ణమోహన్ మాదిగ, బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, ఎం ఈ ఎఫ్ నాయకులు నల్లమోతు రమేష్, కొండాలి వరప్రసాద్, దేవరపల్లి రాబర్ట్ జాన్సన్, పీహెచ్పీఎస్ నాయకులు పచ్చికళ్ళ భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇందుపల్లి చక్రయ మాదిగ, కొక్కిలిగడ్డ కమల్రాజు మాదిగ, కొవ్వూరి రాజు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కు అధికార సందర్శన

హనుమాన్ జంక్షన్, మార్చి 1 (వార్తాప్రభ) : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గద్దె శేషగిరి శనివారం హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధికారిక సందర్శనకు వచ్చారు. ముందుగా బాపులపాడు మండలం రంగన్నగుడెం ఎం పి యు పి స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మెరిట్ స్టూడెంట్స్ కు స్కాలర్షిప్స్, విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టేషనరీ అందించారు. గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం గవర్నర్ గద్దె శేషగిరి ని సన్మానించారు. అనంతరం నూజివీడు రోడ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భోజనం వడ్డించారు. అనంతరం లయన్స్ క్లబ్ హాలులో మహిళ కు కుట్టు మిషను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రెటరీ ముత్యాల రామారావు, జి. ఏ. టి , వైస్ చైర్మన్ లయన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, జి. ఎల్. టి, డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ లయన్ ఎన్. వి.వి.ఎస్.వి, ప్రసాద్, డి. జి, యాన్యువల్ అఫిషియల్ విజిట్ లయన్ వేములపల్లి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ సెక్రెటరీ తమిరి రమేష్, లయన్ ఆళ్ల వెంకట గోపాల కృష్ణ, లయన్ మత్తి రాంబాబు , లయన్ కట్టా నరేంద్ర కుమార్ , లయన్ నందిగం స్వామి, లయన్ అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, రాఘవేంద్రరావు, చలసాని వేంకటేశ్వరరావు, లయన్ ఇమ్మిడిశెట్టి ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకి బడ్జెట్ లో తీరని ద్రోహం చేసిన కూటమి ప్రభుత్వం

● ఏపీసీసీ ఓబీసీ స్టేట్ చైర్మన్ శొంఠి నాగరాజు



పెడన,మార్చి 1 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రజలని మోసం చేసే దిశగా ఈ కూటమి ప్రభుత్వం నడుస్తున్నదని ఏపీ సి సి బి సి సెల్ చైర్మన్ శొంఠి నాగరాజు అన్నారు. రాష్ట్ర జనాభాలో సగం పైన ఉన్న బీసీ లకి కేవలం 47 వేల కోట్లు మాత్రమే కేటాయించడం అనేది పూర్తిగా బీసీ లకి తీరని ద్రోహం చేసినట్లే అని సగం పైన ఉన్న రాష్ట్ర జనాభా బిసి లు కాబట్టి సగం పైన బడ్జెట్ బీసీ లకి కేటాయిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కోటమీ ప్రభుత్వం బీసీలకి 15 శాతం 25 శాతం కూడా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం గతంలో చంద్రబాబు నాయుడు కాపులను బీసీల్లో చేరుస్తారని చెప్తే రాష్ట్రంలో ఉన్నా అటువంటి బీసీలు అందరూ ఏకతాటిపై కొచ్చి 151 స్థానాలు ఇచ్చి జగన్మోహన్ రెడ్డిని గెలిపించారు చంద్రబాబు నాయుడుకి 22 స్థానాలకే పరిమితం చేశారు అది గుర్తుపెట్టుకోండి మళ్లీ ఆ తరవాత జగన్మోహన్ రెడ్డి బీసీలు వెన్నుముక బీసీలను అభివృద్ధి చేస్తానని చెప్పి మోసం చేశాడు అని మళ్ళీ ఆయనని 11 స్థానాలకే బీసీలు అంత ఏకతాటిపైకి వచ్చి టిడిపి గవర్నమెంట్ కి పట్టం కట్టారు మళ్లీ చంద్రబాబు నాయుడు అదే తప్పు చేస్తున్నారు రాష్ట్ర జనాభాలో 60% పైబడి ఉన్న బీసీలను చిన్నచూపు చూస్తే కనుక మళ్లీ ప్రతిపక్షం లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ చైర్మన్ శొంఠి నాగరాజు అన్నారు రాష్ట్ర జనాభాలో 60% బీసీలు ఉంటే బడ్జెట్లో కులాలవారీగా బీసీ లోన్ వ్యవస్థలు కానీ అలాగే కార్పొరేషన్ వ్యవస్థలు కాని దాని ద్వారా కేటాయించాల్సిన బడ్జెట్ లక్ష కోట్లు పైపడే ఉందని గతంలో ప్రతిపక్షంగా ఉన్నటువంటి ఈ టిడిపి ప్రభుత్వం గతంలో ఎన్నోసార్లు చెప్పారు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరవాత మీరు బీసీలు అభివృద్ధి కోసం బీసీలు చిన్న తరహా పరిశ్రమల కోసం బీసీలు బ్యాక్ బోన్ గా నేను ఉంటాను అని చెప్పిన మీరు ఇప్పుడు బీసీల కోసం కనీసం 1,20 వేల కోట్లన్న కేటాయించకుండా కేవలం 40 వేల కోట్లు కేటాయించి బీసీలను మోసం చేస్తున్నారన్నారు. అధికారంలో రాకముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అందరి కోసం అలాగే రాష్ట్రంలో ఉన్న మహిళల కోసం ఉచిత బస్ అని చెప్పితే ఎక్కువ శాతం బీసీలో ఉన్నారు కాబట్టి మిమ్మల్ని నమ్మి ఓట్లు వేస్తే ఈ రోజున ఆర్టీసీ బస్సు ఉచిత బస్సు అనేది శూన్యంగా మారింది అదేవిధంగా నిరుద్యోగ భృతి అని చెప్పి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు ఉద్యోగం లేని యువకులకు మొండి చేయి చూపించారు అదేవిధంగా గతంలో రైతులను అవహేళన చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మీరు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదని గోడు వినిపించినప్పుడు సంవత్సరానికి 20 వేలు వస్తాయన్న చంద్రబాబు నాయుడు రైతులను కూడా మోసం చేసిన పరిస్థితి.అదే విధంగా గతంలో మహిళలను మోసం చేసి పసుపు కుంకుమ అనే పేరుతో పదివేలు వేసిన రోజులు గుర్తున్నాయి మళ్ళీ గ్యాస్ పథకం 1 సంవత్సరానికి మూడు బండలు ఇస్తానని చెప్పి మోసం చేసి రాష్ట్రంలో సగం మందికి మాత్రమే గ్యాస్ కనెక్షన్ ఇచ్చి పూర్తిగా ఇచ్చారని చెప్పటం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు.అదేవిధంగా ఓబీసీ ల కోసం బీసీ చట్టం తెస్తాము అని ఎస్సీ ఎస్టీ చట్టం లాగా చేసి బీసీలకు సురక్షిత న్యాయం చేస్తానని లోకేష్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. గత తొమ్మిది నెలలు అయిపోతున్న ఇప్పటివరకు బీసీ చట్టం ఎక్కడ అని రాష్ట్ర నాగరాజు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రాష్ట్ర ప్రజలకి ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్ర బడ్జెట్ నీ నిర్మణించలేదు కేవలం అంకెలు చూపించి జేబులు నిప్పుకునే విధంగా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉంది కానీ ప్రజల సంక్షేమం కోసం కాదు ఆని నాగరాజు మండిపడ్డారు.

రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

కోడూరు,మార్చి 1 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అందుకు ఉదాహరణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి డ్రైనేజీలు అభివృద్ధి చెయ్యడమే నిదర్శనమని మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. శనివారం మందపాకల మెయిన్ ఛానల్, ఒకటవ, ఐదవ ఛానల్ కింద జరుగుతున్న ఎర్త్ వర్క్ పనులను ఇరిగేషన్ డి ఈ పులిగడ్డ వెంకటేశ్వర రావు,జే ఈ రవి కుమార్ లతో కలిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల రవీంద్రబాబు,బావిశెట్టి సురేష్ ,మహమ్మద్ ఇమ్రాన్, లస్కర్ సయ్యద్ నజీర్ మరియు రైతులు పెద్ద ఎత్తున హాజరైనారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం...

గుడ్లవల్లేరు,మార్చి 1 (వార్తాప్రభ) : రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం పందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హోమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సి ఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

కూకట్ పల్లి,మార్చి 1 (వార్తాప్రభ) : ఆల్విన్ కాలనీ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్థానికులు శనివారం వాటర్ బాటిల్స్ అందజేశారు.అల్విన్ కాలనీ నివాసి సంతోష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ఇచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటిల్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకట్, సురేందర్ పాల్గొన్నారు.

మినీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ ● మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలు

గూడూరు,మార్చి 1 (వార్తాప్రభ) : తిరుపతి జిల్లా గూడూరు రెండవ పట్టణంలోని ఏపీటీడ బ్ల్యూఆర్ మినీ గురుకులం నందు జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొన్నారు. ఈసందర్భంగా సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థినులు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనా,వేస్ట్ వాటర్ ను ఫూరిఫైడ్ వాటర్ గా మార్చే నమూనా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి నుండే మీరందరూ మీలోని సృజనాత్మక ఆలోచనలు మీద దృష్టి సారించి ఉన్నతస్థాయి కి రావాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా మినీ గురుకులం నందు ప్రతినెలా క్రమంతప్పకుండా శ్రీకృష్ణ సేవసమితి ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థునులు సామూహిక జన్మదిన కార్యక్రమంలో భాగంగా 8మంది విద్యార్థునులచే మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో బర్త్ డే కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత, ఉపాధ్యాయునులు మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది

- మండల పరిషత్ స్కూల్ లో అదనపు గదుల శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు గాంధీ పాటు పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి1 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా లో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ మరియు ఎస్ ఢీ ఎఫ్ ఆధ్వర్యంలో రూ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారి కార్పొరేట్ పాఠశాలల్లో కంటే మిన్నగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఉన్నత విద్య సమర్థవంతంగా అమలు కావాలంటే ప్రాథమిక విద్యా రంగాన్ని పటిష్టపరచడం ద్వారానే సాధ్యమవుతుందని, పాఠశాల విద్యా రంగాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.విద్యా రంగం మీద సామాజిక స్పృహ,అభివృద్ధి దృక్పథంతో అధిక నిధులను ఖర్చు చేయబోతున్నామని, వీటితో పాఠశాలలకు అవసరమైన అదనపు గదులు, నూతన భవనాలు,తాగునీరు, డిజిటల్ తరగతుల వంటి మౌలిక సదుపాయాలను సంపూర్ణంగా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రతి విద్యార్థికి విద్యే ముఖ్య ప్రామాణికమని అంటూ,ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు దేశం గర్వపడేలా శ్రద్ధగా చదువుకొని చదువుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ ఈఈ రామ్ కుమార్,ఢీ ఈ కలిముద్దీన్,ఏఈ శ్యామ్ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి (ఢీఈఓ) పి.సుసీంద్ర రావు, మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల హెడ్ సక్రు సబవత్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు రాజు,శేఖర్,సుమన్,నర్సింగ్, ప్రభాకర్,రాజు,శ్రీను, యాదయ్య,గోవింద,నర్సింగ్ రావు,క్రాంతి, గోవర్ధన్,నాయుడు,గోపన్ పల్లి తండా వాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు,కాలనీ వాసులు,నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

ఉచిత వైద్య శిబిరంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో పాటు పాల్గొన్న శాసనసభ్యులు గాంధీ

శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నల్లగండ్ల లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లోని జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్పొరేటర్ తో పాటుగా సుమిత్ గొయల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జేసీఐ ఇండియా,చతుర్వేది జోన్ ప్రెసిడెంట్ జేసీఐ ఇండియా జోన్ 12, వేణు గోపాల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ రీజియన్ సీ జేసీఐ ఇండియా జోన్ 12, హెచ్ జి ఎఫ్ ప్రెసిడెంట్ సుమతి,హెచ్ జి ఎఫ్ సెక్రటరీ క్రాంతి హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ..పేదరికం కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో సిటిజన్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు.సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం జిహెచ్ఎంసీ శానిటేషన్ ఎస్ఆర్పి,ఎస్ఎఫ్ఏ, వర్కర్స్ ను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం కొండల్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కుమారి,లక్ష్మి,జయ, అరుణశ్రీ, సాయి,రవి,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

జయదేవ్ రెస్టారెంట్ శుభారంభం

శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):చందానగర్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన జయదేవ్ రెస్టారెంట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

"బుల్షిట్ మీడియా" అనే భావనలో సిమ్స్ ప్రిన్సిపాల్?!!

● మీడియా సమావేశాల్లో పాత్రికేయులకు అవమానాలు ● కనీస రెస్పాన్స్ ఇవ్వకుండా చులకన భావ ప్రదర్శన ● ఫోర్త్ పిల్లర్లపై పిచ్చ లైట్ ఫీలింగ్



పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 1 (వార్తాప్రభ ప్రతినిధి) "బుల్షిట్ మీడియా" అనే భావనలో సిమ్స్ ప్రిన్సిపాల్? ఆటిట్యూడ్ తరచూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులను ఇబ్బందికి గురి చేస్తున్నది. మీడియా సమావేశాల్లో పాత్రికేయులకు అవమానాలు జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను ప్రజలకు అందించాలని దిగమింగుతున్న జర్నలిస్టుల ఆవేదన రోజురోజుకు తీవ్రతరం దాల్చుతున్నది. వివరాల్లోనికి వెళ్తే.... సింగరేణి నిధులతో నిర్మించిన గోదావరిఖనిలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాల ప్రిన్సిపల్ మీడియాతో వ్యవహరిస్తున్న శైలి మీడియా సమాజాన్ని అగౌరవపరిచే విధంగా ఉన్నదని పలువురు వర్కింగ్ జర్నలిస్టులు భావిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం కళాశాలలో మధ్యాహ్నం ఒంటి గంటకి కార్యక్రమం ఉన్నదని మీడియాకి ఆహ్వానం తెలిపారు. వెళ్లిన జర్నలిస్టులకు కనీస ఆహ్వానం లేదు కదా... సమాధానం చెప్పేవారు కరువయ్యారు... సమయం రెండు గంటలు అయినా కార్యక్రమం ప్రారంభం వివరాలు తెలిపేవారు లేక, జర్నలిస్టులను పట్టించుకునే వారు లేక గంటన్నర అక్కడే ఎదురుచూసిన జర్నలిస్టులకు విసుగు వచ్చి మీడియా సమావేశం బహిష్కరించి వెళ్లిపోయారు. అనంతరం పలువురు జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కనీస రెస్పాన్స్ ఇవ్వకుండా చులకన భావ ప్రదర్శన చేసే వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫోర్త్ పిల్లర్లపై పిచ్చ లైట్ ఫీలింగ్ ఉన్న వారు ఎవరైనా సరే నిష్పక్షపాతంగా నోటీసులు అందజేసి అవసరమైతే ట్రాన్స్ఫర్ చేయాలి అని డిమాండ్ చేశారు.

వన్ సైడ్ ఎస్ఐపై చర్యలు తీసుకోండి!!

● పార్టీ కార్యకర్తలా వ్యవహరించే అధికారిని సస్పెండ్ చేయండి ● ఎమ్మెల్సీ ఎన్నికలవేళ వేధింపులు, బెదిరింపులపై విచారణ చేపట్టండి ● పోలీస్ శాఖ ప్రతిష్టతను దిగజార్చే అధికారులపై చర్యలు తీసుకోవాలి ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి

పెద్దపల్లి/ రామగుండం: మార్చి 1 (వార్తాప్రభ ప్రతినిధి)వన్ సైడ్ ఎస్ఐపై చర్యలు తీసుకోండి అని తీవ్ర ఆరోపణలను లిఖితపూర్వకంగా తెలియజేస్తూ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ కు ఫిర్యాదు పత్రాన్ని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అందజేశారు. అంతర్గాం స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్. ఓ.), ఎస్ఐ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎన్నికలలో పోలింగ్ బూత్ లలో ఉన్న బిజెపి కార్యకర్తలను, ఏజెంట్లను ఉద్దేశపూర్వకంగా బెదిరించాడని, కేసులు పెడతానని వేధించాడని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు వివరాలను వెల్లడించారు సంధ్యారాణి. అధికారపార్టీ కార్యకర్తలా వ్యవహరించే అధికారిని సస్పెండ్ చేయండి అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలవేళ వేధింపులు, బెదిరింపులపై విచారణ చేపట్టండి అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ ప్రతిష్టతను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రంలో కోరినట్లు తెలిపారు. ఫిర్యాదు పత్రంను కందుల సంధ్యారాణితో కలిసి సుభాష్, సతీష్, భూమయ్య, అంజి, అనిల్ రెడ్డి, పోచం తదితరులు సీపీకి అందజేశారు.

సంత గంపలో అవార్డ్స్!!

● పుచ్చు వంకాయలకు పురస్కార్స్ ● దొంగ సేవకులకు డాక్టరేట్స్ ● బిల్ పేయర్లకు బిరుద్స్ ● పావుల కొత్త గాళ్లకు సేవా మాస్క్ ● అందిస్తున్న....కాదు...కాదు.... అమ్ముకుంటున్న "విశ్వ మండల సేవాదేవ్"



పెద్దపల్లి: మార్చి 1 (వార్తాప్రభ ప్రతినిధి)సంత గంపలో అవార్డ్స్ టమోటాలు కంటే అగ్గువగా దొరుకుతున్నాయి. పుచ్చు వంకాయలకు పురస్కార్స్ పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవార్డులు, రివార్డులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్, షీల్డ్స్, షాల్స్ , సత్కారాలు అందిస్తున్నారు.... కాదు కాదు అమ్ముకుంటున్నారు విశ్వ మండల సేవాదేవ్ అని బిల్డప్ ఇస్తున్న పలు స్వచ్ఛంద సేవకులు, సంస్థల నిర్వాహకులు. సొమ్మొకడిది సోకుడిది అని భావించే సామెత ప్రతి ఒక్కరికి తెలుసు. ఎవరో ఇచ్చిన నాలుగు రూపాయలు జమచేసి పావుల కొత్తలు నిరుపేదలకు అందజేసి విశిష్ట సేవలుగా బిల్డప్ ఇస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు. దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది, స్వాతంత్ర, గణతంత్ర ఇలా వివిధ ప్రముఖ దినోత్సవాలను వినియోగించుకుంటూ అవార్డులు, రివార్డులు, పురస్కార్ల పేరిట అందని కాడికి దోచుకునే ప్రయత్నాలను నిత్యం కొనసాగిస్తున్నారు. కనీస విధి, విధానాలు వివరించకుండా ఎవరు బిల్ పే చేస్తే వాళ్లకు బిరుదులు ఇస్తున్నారు. చేసిన సేవ, వివరాలను రికార్డు చేయకుండానే సత్కారాలు, సన్మానాలు చేసేస్తున్నారు. ఇదంతా ఎందుకోసం అంటే ..... అవును మీరు అనుకున్నది ముమ్మాటికి వాస్తవం..... అందుకోసమే (అదే విటమిన్ ఎం (మనీ)). ఇలాంటి తప్పుడు స్వచ్ఛంద సంస్థలపై విధివిధానాలు లేకుండా ధనార్జినేయంగా అవార్డులు రివార్డులు ఇచ్చే కార్యక్రమాలపై పోలీసు నిఘా ఉండాలి అని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కటకటాలకు పంపించాలని పలువురి డిమాండ్.

హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పరీక్షా కిట్ లు అందజేత

జగద్గిరిగుట్ట మార్చి 1 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయకుమార్ ఆధ్వర్యంలో (సింగిల్ పేరెంట్ స్టూడెంట్) పరీక్షా కిట్‌ను పంపిణీ చేశారు. కిట్‌లో పరీక్షా ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరేజర్, వాటర్ బాటిల్, జియోమెంట్రీ బాక్స్, పర్సు మొదలైనవి ఉన్నాయి. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో తమకు సహకరించినందుకు వై.శ్రీనివాస్, సయ్యద్ సాజిద్ 126 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతిలో మార్కుల్లో ప్రతిభ చూపించే ముగ్గురు విద్యార్థులకు వై శ్రీనివాస్ నగదు బహుమతి పురస్కారాన్ని అందిస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, టి.సాత్విక, రాయి విగ్నేష్ 126 డివిజన్ బిఆర్ఎస్ పార్టీయూత్ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, నగేష్, ఈ ప్రసాద్, మోహన్, ప్రేమ్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యతగా ముందుకు సాగాలి

ఆసిఫాబాద్ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) పద్మశాలీలు ఐక్యతగా ముందుకు సాగాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు అన్నారు. ఈనెల 9 న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ, 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మా సభలకు సంబంధించిన కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి శనివారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1921 సంవత్సరం లో అఖిల భారత పద్మశాలి సంఘం స్థాపించి ఐక్యతను చాటుతూ దేశంలోనే బలమైన సంఘముగా ముందుకు వెళుతుందన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గదర్శకంలో ఆయన ఆశీస్సులతో ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో హక్కుల సాధన కోసం అందరం ఏకతాటిపై రావాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

నేరాల నియంత్రణ, చేధనలో జాగిలాల పాత్ర కీలకం!!

● మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాల పట్టివేతలో పోలీస్ డాగ్స్ ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్

పెద్దపల్లి/ రామగుండం: మార్చి 1 (వార్తాప్రభ ప్రతినిధి)నేర పరిశోధనలో, చేధనలో పోలీసుశాఖకు చెందిన జాగిలాలు కీలక పాత్ర వహిస్తున్నాయని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఏడాది పాటు మొయినాబాదులోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందిన 24 బ్యాచ్ కు చెందిన జాగిలాలు పాసింగ్ అవుట్ పరేడ్ పూర్తి చేసుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ కు మూడు పోలీస్ డాగ్స్ కేటాయింపబడినట్లు వివరాలను వెల్లడించారు కమిషనర్ ఆఫ్ పోలీస్. మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాల పట్టివేతలో పోలీస్ డాగ్స్ వెరీ వెరీ స్పెషల్ ఎక్స్టర్ట్స్ అని తెలిపారు. హత్య, దోపిడీలు, దొంగతనాలతో నిందితులను పట్టించడం, సంఘ విద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలు గుర్తించి ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో కీలకంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్, ఏఆర్ ఏసిపి, ఆర్ఐలు పాల్గొన్నారు.

పారదర్శక విధులు ప్రథమం!!

● మోడల్ వార్డులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి
● పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ ఫోకస్ ఇంపార్టెంట్
● ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో దిశా నిర్దేశం
● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి/ రామగుండం: మార్చి 1 (వార్తాప్రభ ప్రతినిధి)పారదర్శక విధులు ప్రథమం అని గ్రూప్ ఫోర్ ద్వారా ఎంపికైన వార్డు ఆఫీసర్స్, జూనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లకు ఒకరోజు శిక్షణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దిశా నిర్దేశం చేశారు. ఎన్టిపిసి మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన వన్ డే వర్క్ షాప్ కి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలను చేశారు. మోడల్ వార్డులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి అధికారి కృషి చేయాలి అని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ ఫోకస్ ఇంపార్టెంట్ అని అన్నారు. రోడ్లపై ఎక్కడా కూడా చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షణ చేసి రిపోర్ట్ ఉన్నత అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో అదనపు తరగతిగదులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో జడ్.పి.హెచ్.యస్ స్కూల్ నందు రూ. 78 లక్షలు (డెభై ఎనిమిది లక్షలు) అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు.స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. పలు చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తో బాటుగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,స్కూల్ ప్రిన్సిపాల్ బసవ లింగం,సీనియర్ నాయకులు రక్తపు జంగం గౌడ్, ఊట్ల కృష్ణ,నీరుడి గణేష్ ముదిరాజ్,బద్దం శాస్త్రి యాదవ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లెల శ్రవణ్ యాదవ్,మల్లెల రాజు యాదవ్,కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్,రక్తపు జంగం గౌడ్, తిరుపతి యాదవ్,కరీం లాలా, శ్రీనివాస్ చౌదరి,బుడుగు తిరుపతి రెడ్డి,మంగళరాపు తిరుపతి,సలీం,సాయి, రెహమాన్,బసవరాజు, వెంకటేష్,రవి శంకర్ నాయక్, పంతం గణపతి,రామకృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

టీడీపీ కూటమికి టీడీపీ మీడియానే వ్యతిరేకమా?

మీడియాకి రాజకీయానికి మధ్య సన్నని గీత చెరిగిపోయింది. ప్రస్తుత రోజుల్లో మీడియాను రాజకీయాలను కలిపే చూస్తున్నారు. మరీ ముఖ్యంగా చెప్పాలంటే ప్రతి పార్టీకి ఏదో ఒక మీడియా సపోర్టు ఉంటూనే ఉంది. ఇక ఏపీ రాజకీయాల్లో ప్రధాన పార్టీలకు మద్దతుగా మీడియా పనిచేయడం ఎప్పటి నుంచో ఉంది. టీడీపీ అనుకూల మీడియాను ఎల్లో మీడియా అని.. వైసీపీ అనుకూల మీడియాను బ్లూ మీడియా అంటూ నిందించుకుంటుంటారు. ఎన్నికల్లో విజయం వరకు ఆయా మీడియా సంస్థలు తమ అనుకూల పార్టీల కోసం విస్తృతంగా ప్రచారం చేశాయి. ఇక ఎన్నికల తర్వాత రూటు మార్చి తాము మద్దతు పలికిన పార్టీపైనే రివర్స్ అటాక్ చేస్తున్నాయి. ప్రధానంగా అధికార టీడీపీకి అనుకూలంగా చెప్పే టీవీ చానల్స్ లో ప్రసారమవుతున్న కథనాలు, నిర్వహిస్తున్న డిబేట్లు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటం గమనార్హం. ఏపీలో తొమ్మిది నెలల చంద్రబాబు పాలనపై ప్రజలు ఎలాంటి అభిప్రాయంతో ఉన్నారోగానీ ఆ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న సోషల్ మీడియాతోపాటు మెయిన్ స్ట్రీమ్ మీడియా వ్యతిరేక కథనాలతో దుమ్ము రేపుతోంది. ముఖ్యంగా సీఎం చంద్రబాబునే టార్గెట్ చేస్తూ ఆయన వైఖరిని ప్రశ్నిస్తుండటం ఆసక్తికరంగా మారుతోంది. ఇప్పటికీ ప్రతిపక్షమే అధికారం చెలాయిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజకీయాలే తెలియవన్నట్లు టీడీపీ అనుకూల మీడియాగా భావించే చానెల్స్ ల్లో న్యూస్ ప్రసారమవడం కూటమి నేతల్లో చర్చకు దారితీస్తోంది. ఇక గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై టీడీపీ మీడియాలో ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన స్థాయిలో ఉండి కూడా ఇంకా ఆరోపణలు చేయడమేంటంటూ నిలదీస్తుండటంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి. చంద్రబాబు ఏం చేయాలో ఎలా చేయాలో కూడా టీడీపీ అనుకూల మీడియా చెబుతుండటం గతంలో ఎప్పుడూ వినలేదు, చూడలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఒక ఛానల్ ఎండీ ప్రతివారం స్వయంగా రాసే కాలమ్ లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేస్తుండటం చర్చకు తావిస్తోంది. 42 రెండేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు మారానను చెబుతూనే తన పాలనలో పాత వాసనలు వదలడం లేదని, క్యాడరును నిర్లక్ష్యం చేస్తున్నారని నిందిస్తున్నారు. సొంత మీడియాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై ఇలాంటి విమర్శలు వస్తుండటం ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతోందని అంటున్నారు. ఒకవైపు చర్యలు తీసుకోమని టార్గెట్ విధించడం, అధికారులకు గత పాలకులతో లింకులు పెట్టి ప్రభుత్వాన్ని ఒంటరిని చేసే ప్రయత్నం జరుగుతోందని అంటున్నారు.మెయిన్ స్ట్రీమ్ మీడియాతోపాటు సోషల్ మీడియా సైతం టీడీపీ పాలనను టార్గెట్ చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటీవల ఆ పార్టీ నేత జీవీ రెడ్డి విషయంలోనూ సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. జీవీ రెడ్డితో రాజీనామా చేసేంతవరకు సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రభుత్వ పరువు బజారున పడిందనే అభిప్రాయం ఆ పార్టీ సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఈ ట్రోలింగ్స్, డిబేట్స్ వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్థ్యాన్నే ప్రశ్నిస్తుండటం గమనార్హం.

హెల్మెట్ ధరించండి... సురక్షితంగా గమ్యం చేరండి- ఎస్ ఐ రామకృష్ణ

విస్సన్నపేట మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక మండలంలో ఎస్ ఐ రామకృష్ణ నో హెల్మెట్ నో సేఫ్టీ నో లైఫ్ అనే అవగాహన వాహనదారులకు కల్పించారు. హెల్మెట్ ధరించటం వలన సురక్షితంగా గమ్యం చేరవచ్చని మిమ్ములను మీరు రక్షించుకోవటమే కాకుండా మీ కుటుంబాన్ని కూడా భరోసాతో రక్షించుకొనవారు అవుతారని ఆయన చెప్పారు. నో హెల్మెట్ నో ఎంట్రీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

మా బడి దైవ గుడి



అమ్మలాగ లాలించును
నాన్నలాగ ప్రేమించును
అందమైనది మా బడి
అనురాగాల పుప్పొడి
తారతమ్యాలు లేనిది
సామరస్యమున్నదిజి
శ్రేష్టమైన మా బడి
శ్రేయస్సును కోరునది
వినోదాన్ని పంచునది
వికాసాన్ని పెంచునది
అజ్ఞానం తొలగించే
విజ్ఞాన ఘన దీపమది
పాటలతో,ఆటలతో
కథలతో,పాఠాలతో
ఆనందం ఒసగునది
అమ్మను తలపించునది
అక్షరాలు నేర్పునది
తలరాతలు మార్చునది
నిండు పున్నమి రాత్రుల్లా
జీవితాలను చేయునది
చదువులమ్మ నిలయమది
చిన్నారుల ప్రపంచమది
ఉత్తమ పౌరులుగా చేయు
కార్యశాల సత్యమది
మహోన్నత వ్యక్తిత్వం
మనసున మానవత్వం
పెంపొందింప జేసేది
దానవత్వం తరిమేది
ఉజ్వల భవితకు పునాది
జీవితాల్లో ఉగాది
సాటిలేని మేటి బడి
బాలలుండే చోటు అది
బాల్యానికి కవచమది
బంగారు బాట అది
అభివృద్ధి పథంలోన
నడిపించే నాన్న అది
గురువులుండే మందిరం
చూడంగా సుందరం
బడికి పంపాలి పిల్లలను
తప్పకుండా అందరం

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,కర్నూలు
జిల్లా,9966414580

ఎన్డీయే కూటమి ప్రభుత్వం 8నెలల హనీమూన్ పూర్తి చేసుకొన్నాక

గుర్తుకొచ్చి పూర్తి బడ్జెట్ పెట్టారు.

● ఈ బడ్జెట్ అన్ని అంశాల్లో ప్రజల నోట్లో మట్టి కొట్టారు.. ● ఆకాశంలో ధ్రువ నక్షత్రం ఏ విధంగా కనిపించదో..సూపర్ సిక్స్ కూడా కనపడదు. ● సంపద సృష్టి కాదు..అప్పులు చేస్తామని చెప్పారు.. ● వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ సెటైర్లు

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)శుక్రవారం ప్రవేశ పెట్టింది బడ్జెట్ నా..లేక బాబు భజనా తనకు అర్థం కాలేదని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ హేళన చేశారు. శనివారం ఉదయం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ని చంద్రబాబు నాయుడు భజన గా అభివర్ణించారు.చంద్రబాబు ఈ రోజు ఆలోచిస్తే దేశం రేపు ఆలోచిస్తుందని ప్రసంగంలో రాసారు..మోడీ కంటే చంద్రబాబు గొప్పవాడని చెప్పారా? ఈ విధంగా అనేక మంది ప్రముఖుల్ని అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.జగన్ మోహన్ రెడ్డిపై విషం చిమ్మే ప్రయత్నం చేశారు.. అభివృద్ధి ఎలా చేయాలో, సంక్షేమం ఏ విధంగా అమలు చేయాలో తెలియక, చేతకాక జగన్ పై విమర్శలు చేసారని పోతిన విమర్శలు గుప్పించారు.పేద ప్రజల జీవితాల్లో నవరత్నాల పేరుతో వెలుగులు నింపడం ఆర్థిక విధ్వంసమా? రియల్ ఎస్టేట్ వ్యాపారం జగన్ చేయలేదని నవరత్నాలు జగన్ అమలు చేసినప్పుడు మీరు సూపర్ సిక్ ఎందుకు అమలు చేయలేకపోతున్నారు.నిన్న బడ్జెట్ అంతా మాయ, మోసం, దగా అన్నారు. లక్ష 4వేల కోట్లు అప్పులు .32వేల కోట్లు కేంద్ర సహకారం, పన్నేతర ఆదాయం 19వేల కోట్లు అదనంగా రావాలి..వంటివి వస్తే వస్తే సంక్షేమం ఇస్తామని చెప్పారు.. ఇప్పటికే లక్ష కోట్లు అప్పులు చేశారు.. ఇప్పుడు మరో లక్ష 4వేల కోట్లు అప్పుచేస్తామని చెప్పారు..జగన్ మోహన్ రెడ్డి చేసిన మూలధనం వ్యయం వల్లనే రాష్ట్రాన్ని అప్పులు వస్తున్నాయని పోతిన అన్నారు. పోర్టులు, మెడికల్ కాలేజ్ లు, రైతు భరోసా కేంద్రాలు చూసే అప్పులు వస్తున్నాయనిసంపద సృష్టించే మార్గం ఒకటి అయినా చెప్పారా?సంపన్న ఆంధ్రప్రదేశ్ లక్ష్యం అని జగన్ చెపితే దాన్ని కూడా చంద్రబాబు కాఫీ కొట్టి సంపద సృష్టి అని మాట్లాడారు.జగన్ అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంచారు..మైక్రోసాఫ్ట్, జిందాలు, రిలయన్స్, ఆదాని వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టారు.. అది అభివృద్ధి కదా అని పోతిన ప్రశ్నించారు.కూటమి అధికారం లోకి వొచ్చిన తరువాత ప్రజల కళ్లలో కాంతులు పోయాయి..మహిళల కళ్లలో మహాలక్ష్మి కళ పోయింది. మద్యాంధ్ర ప్రదేశ్ ద్వారా స్వర్ణాంధ్ర సాధిస్తారా? 27వేల కోట్లు మద్యం పై ఆదాయం వస్తుందని చెప్పారు.. ఏడాది కి 4 లక్షల ఉద్యోగాలు అని ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. కూటమి అధికారంలోకి వొచ్చిన తరువాత 4లక్షల మంది ఉద్యోగాలు తీసేసారని ఆరోపించారు.8లక్షల మంది నిరుద్యోగులుగా మారారు.. వ్యవసాయం జగన్ హయాంలో పండగ అయితే.. కూటమి వ్యవసాయం దండగ చేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా జగన్ రైతు భరోసా కేంద్రాలు

పెట్టరు.. పంటల భీమా పెట్టారు.. ఆడబిడ్డ, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్ పథకాలకు కూటమి ప్రభుత్వం మంగళం పాడారని పోతిన ధ్వజమెత్తారు.తల్లికి వందనం 12వేల కోట్లు అయింటే బడ్జెట్ లో 8500 కోట్లు కేటాయించారు..మరి మిగిలిన 4వేల కోట్లు పరిస్థితి ఏంటి?బిడ్డలకు పంగ నామాలు పెట్టి..తల్లులని. మోసం చేశారు.. జగన్ చెప్పిన ప్రతి అంశాన్ని అమలు చేస్తే కూటమి చేతులు ఎత్తేసింది. రైతు, మహిళ వ్యతిరేక బడ్జెట్ ఇదని పోతిన దుయ్యబట్టారు.ఎన్నికల ముందు 143 హామీలు ఇచ్చి ఐ లవ్ యూ అని..ఇప్పుడు ఈ హాట్ యూ అంటున్నాడు..బడ్జెట్ సాక్షి గా 27835 పింఛన్లు రద్దు చేస్తునట్లు చెప్పారు. ఆరోగ్య శ్రీ కూడా రద్దు చేస్తున్నట్లు పరోక్షంగా చెప్పారు..గతంలో అమల్లో ఉన్న అనేక పథకాలు రద్దు చేశారు.. సంపద సృష్టి లేదు.. ఉద్యోగాలు ఇవ్వలేదు..పెట్టుబడులు తీసుకొని రాలేదు..పవన్ పక్క రాష్ట్రం ప్రజల గురించి మాట్లాడతారు. ఓటు వేసిన ప్రజల గురించి మాత్రం మాట్లాడలేదు..టి జి విశ్వ ప్రసాద్ కి 1200 ఎకరాలు ఏ విధముగా కేటాయించారు.. పవన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.నియోజకవర్గంలో 100 మందికి 10 లక్షలు ఇస్తామని పవన్ చెప్పారు.. బడ్జెట్ లో ఎక్కడ కనిపించలేదు..మహిళల గురించి మాట్లాడే పవన్..10 కోట్లు ఏ విధంగా సరిపోతుంది. అమరావతికి విజయవాడ వెస్ట్ బైపాస్ ద్వారా కనెక్టివిటీ ఇచ్చింది జగన్ మోహన్ రెడ్డి.అని గుర్తు చేశారు.అమరావతి కి ఒక్క రూపాయి కూడా కేటాయించని చంద్రబాబు అమరావతి ని అభివృద్ధి చేస్తున్నాడా? విధ్వంసం చేస్తున్నాడా?రాష్ట్రాన్ని మూలనున్న ముసలమ్మ కూడా అప్పులు చేసి అభివృద్ధి చేయగలదు..చంద్రబాబు ఏం అభివృద్ధి చేస్తాడు..రాష్ట్ర బడ్జెట్ లో అభివృద్ధి కంటే దోపిడీ నే ఎక్కువ కనిపిస్తుందని పోతిన ఎద్దేవా చేశారు.

500 ముస్లిం కుటుంబాలకు రంజాన్ “”తోఫా”” గా

నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణీ

● ఇమామ్ ఈబ్నా బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సేవలు ఆదర్శనీయం
● తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లాహ్

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఇమామ్ ఇబ్న్ బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సేవలు ఆదర్శనీయమని తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ కొనియాడారు. ఇమామ్ ఐబ్నా బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మౌలానా సయ్యద్ అహమద్ మొహమ్మదీ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ ముఖ్యఅతిథిగా ఏఎస్ గ్రాండ్ కల్యాణ మండపంలో 500 ముస్లిం కుటుంబాలకు రంజాన్ “తోఫా”” నిత్యావసర సరుకుల కిట్స్ నెలకు సరిపడా సరుకులు (బియ్యం, కందిపప్పు, పంచదార, చింతపండు, ఇటువంటి మొత్తం 17 సరుకులు) శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మొహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ ఇమామ్ ఇబ్న్ బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్స్ ఏర్పాటు చేయడం ఇది చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ముస్లింలు వారి యొక్క ఆర్థిక వెనుకబాటు తనం ద్వారా ఉపవాసాలు వదులుకోకూడదు అనే దృక్పథంతో రంజాన్ నెల ప్రారంభ మొదటి రోజే ఈ విధంగా బియ్యంతో పాటు 17 ఐటమ్స్ రూ 2000 ఖరీదు చేసే సరుకులు అందజేయడం జరిగిందన్నారు .ఇమామ్ ఇబ్న్ బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కరోనాకాలంలో కూడా అభాగ్యులకు అండగా నిలబడిన సొసైటీ అని గుర్తు చేశారు. ఈ సొసైటీ విజయవాడ నగరంలోనే కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఈ విధంగా సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం మసీదుల మరమ్మతులు చేయించడం బట్టలు లేని పేదలకు బట్టలు ఇవ్వటం ఇటువంటి అనేక ధార్మిక మరియు సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ఈ సొసైటీ

అధ్యక్షులుమౌలానా సయ్యద్ అహ్మద్ ముహమ్మదీ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథి మొహమ్మద్ ఫతావుల్లా చేతుల మీదుగా రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మత గురువు రబ్బాని , అలాగే మర్కజ్ మజీద్ ఇమామ్ మౌలానా అబూ హురైరా మదని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు అబ్దుల్ లతీఫ్, షేక్ సయ్యద్ , అఫ్సర్ పాషా, ఫరూఖ్, మర్కజ్ మజీద్ అధ్యక్షులు యూసఫ్ ఖాన్, హబీబుర్రహ్మాన్, సయ్యద్ నాసర్,ఆదం ఖాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్ బాల్ పోటీలకు కృష్ణ యూనివర్సిటి.

విజయవాడ పశ్చిమ, మార్చి 1:- (వార్తా ప్రభ ప్రతినిధి) ఈనెల మూడవ తేదీ నుండి పెరియార్ యూనివర్సిటీ సేలం, తమిళనాడు రాష్ట్రంలో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్ బాల్ పోటీలకు కృష్ణ యూనివర్సిటీ మహిళా హ్యాండ్ బాల్ జట్టు పాల్గొనబోతుందని కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల హ్యాండ్ బాల్ పోటీల చైర్ పర్సన్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఈ జట్టుకి మేనేజర్ గా తమ కళాశాల క్రీడా విభాగాధిపతి డి. హేమచంద్రరావు వ్యవహరిస్తారని ఆమె తెలియజేశారు. ఈ జట్టులో వివిధ కళాశాల నుండి వచ్చిన ఉత్తమ క్రీడాకారిణి లను ఎంపిక చేయటం జరిగిందని ఈ జట్టు త్వరలో జరగబోయే దక్షిణభారత అంతర్ విశ్వవిద్యాలయాల హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలియజేశారు. వీరికి అభినందనలు తెలియజేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని కళాశాలకు యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని చెప్పారు.. జట్టులోని సభ్యులుకేబీఎన్ కళాశాల నుండి బి లోకేశ్వరి ,సిహెచ్ ద్వారకేశ్వరి ,బీ అరుణ నాగ దుర్గ, బి.సత్య, జీ మానస , వి సుప్రియ,ఆంధ్రా లైలా కళాశాల నుండి.డి విజయలక్ష్మి, కే గోత్రిని, బి సుమశ్రీ. సిద్ధార్థ మహిళా కళాశాల నుండి. వి వర్షిని, సిహెచ్ భవ్య శ్రీ, డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైలవరంనుండి. ఎస్ డి జాస్మిన్, ఎన్ లీల పద్మజ. ఎస్ పి ఎం హెచ్ కళాశాల మచిలీపట్నం నుండి. కే మహాలక్ష్మి..వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్న నుండి కే శ్రీవిద్య ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

బడుగు బలహీన వర్గాల్లో అర్హులైన అందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

తెలుగు యువత అధ్యక్షులు ఫిరోజ్

కనిగిరి మార్చి 1 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని 20వ వార్డులో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో ప్రజలకు శుభోదయం పలుకుతున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద, మధ్య తరగతి లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాచగుల్ల మోహన్, అబ్దుల్ ఖాదర్, అంజి నాయుడు, నాగేశ్వరి, మున్నా ఫ్, అజయ్, పుల్లారావు, రబ్బాని, రాము, పూర్ణ, బ్రహ్మం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే ప్రప్రథమంగా జర్నలిస్టుల ఆరోగ్య భద్రతా వైద్య పరీక్షలు

నేడు భవానీ పురంలోని శ్రీ భవానీ ఆసుపత్రిలో జర్నలిస్ట్ మిత్రులకు ఉచిత వైద్య పరీక్షలు

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీ పురంలో ఉన్నశ్రీ భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో మార్చి 2 వ అనగా ఆదివారం జర్నలిస్ట్ మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని మేనేజింగ్ డైరెక్టర్,డాక్టర్ వెనిగళ్ల చంద్ర శేఖర్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవానిపురం లో గల శ్రీ భవాని మల్టీ స్పేషాలిటి హాస్పటల్ లో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఈ క్రింద తెలిపిన వైద్య పరిక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు శ్రీభవాని మల్టి స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ మరియు చీఫ్ ఆడ్మీనిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ తెలిపారు.బ్లడ్ ఫాస్టింగ్, క్రియాటిన్, పిపిబిఎస్, డాక్టర్ కన్సల్టెషన్,హెచ్ బిఎ 1సి షుగర్ మూడు నెలల పరిక్షలు, ఎక్స్ రే (అవసరం అయిన వారికి ఉచితంగా చేయనున్నారు.)ఈసీజి,పి ఎఫ్ టి టెస్ట్, (ఊపిరితిత్తుల పరీక్ష), బి ఎమ్ డి,(ఎముకల సాంద్రత పరీక్ష) న్యూరోపతి టెస్ట్ జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, జర్నలిస్టులకు పైన పరీక్షల రక్తనమూనాలు సేకరించి ఉచితంగా చేయనున్నారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు.

పెన్షన్ లబ్ధి దారులకు సకాలంలో పెన్షన్ పంపిణీ

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం ఉదయం అధికారులు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ 3 పరిధిలోని రామలింగేశ్వర నగర్ లో పెన్షన్ పంపిణీ చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి.వెంకటనారాయణ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులందరికీ సకాలంలో పెన్షన్ పంపిణీ చేస్తున్నారని, అధికారులు, సచివాలయం సిబ్బంది తమ పరిధిలోగల పెన్షన్ దారులు అందరికీ శనివారం ఉదయం నుండి ఫంక్షన్ పంపిణీ చేస్తున్నారని. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,392 పెన్షన్ లకు 17,065, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,676 గాను 23,390 సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,437 గాను 17,540 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్దారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు.

ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు !!

ఎన్టీయార్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)పవిత్ర రంజాన్ నెల ప్రారంభ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎన్టీయార్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.కఠోర ఉపవాస దీక్షలతో సాగే ఈ పవిత్ర రంజాన్ మాసంలో సమాజంలో శాంతి,సామరస్యం,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ముస్లిం మైనారిటీల సంక్షేమానికి నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన కృషిని,అయన అడుగుజాడల్లో గత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలోమైనారిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా పెద్దఎత్తున జరిగిన మేలును మైనారిటీలు మరచి పోలేదని ఈ సంధర్భంగా గౌస్ మొహిద్దీన్ గుర్తు చేశారు.నేటి కూటమి ప్రభుత్వంలో మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఉదహరిస్తూ మైనారిటీల పక్షపాతి వైఎస్ జగన్మోహనరెడ్డి తో మాత్రమే మైనారిటీలకు మేలు జరుగుతుందనే సత్యాన్ని మైనారిటీలు తొందరగానే గ్రహించారని ఈ సంధర్భంగా గౌస్ మొహిద్దీన్ తెలిపారు.

డిఎస్ఓగా సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకరణ

కాకినాడ, మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) కాకినాడ జిల్లా నూతన పౌరసరఫరాల శాఖ అధికారిగా నియమితులైన ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు శనివారం కాకినాడ పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఏఎస్వో, సీఎస్డీటీలు ఇతర సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరులో ఏస్వోగా బాధ్యతలను నిర్వహిస్తూ పదోన్నతిపై కాకినాడకు బదిలీపై వచ్చారు.

బెజవాడలో ఘోరం మాతృత్వ అనుభూతి చెందే మహిళలే పసి కందుల పాలిట పశుత్వం

● అమ్మ పొత్తిళ్ళలో ఆడుకోవాల్సిన పసి పిల్లలు అమ్మకానికి అంగట్లో.....● ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డదారులు పట్టించి ఇదో ఘరానా మోసం
● అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న మహిళా ముఠా అరెస్ట్.

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమైన మహిళలే విజయవాడ నగరంలో పశుత్వాన్ని ప్రదర్శించి అమ్మ పొత్తిళ్ళలో ఆడుకోవాల్సిన పసి కందులని అమ్మకానికి అంగట్లో పెట్టగా నగర పోలీసులు ఆ మహిళా ముఠా గుట్టు రట్టు చేశారు. నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజా శేఖర బాబుకి అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏ.డి.సి.పి ఏ. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఏ.సి.పి. శ్రీమతి కె. లతాకుమారి, నార్త్ ఏ. సి. పి. శ్రీమతి స్రవంతి రాయ్ ల ఆధ్వర్యంలో శనివారం టాస్క్ ఫోర్స్, నున్న ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రకాష్ నగర్ ఏరియాలో ఐదుగురు మహిళలను అదుపులోనికి తీసుకుని విచారించారు.వారి వద్ద నుండి విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాధీనం చేసుకున్నారు.ఒక బాబుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయలను స్వాధినం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి పి ఈ ధారుణాన్ని,నిందితుల వివరాలు వెల్లడించారు.విజయవాడ, సితార సెంటర్ ఏరియాకు చెందిన బగళం సరోజినీ (31),విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన షేక్ ఫరీనా (26), విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన షేక్ సైదాబీ (33),విజయవాడ నున్న ప్రకాష్ నగర్ ఏరియాకు చెందిన కోవ్వరపు కరుణ శ్రీ (25), విజయవాడ నున్న ప్రకాష్ నగర్ ఏరియాకు చెందిన పెదాల శిరీష (26) లను అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే.. విజయవాడ సితార సెంటర్ కు చెందిన బలగం సరోజినీ అనే మహిళకు కొంతకాలం క్రితం ఒక హాస్పిటల్ సమీపంలో విజయలక్ష్మి అనే మహిళ పరిచయమై పిల్లలు లేని, సంతానలేమితో బాధపడుతున్న మహిళలకు ఎగ్స్ డొనేట్ చేస్తే నీకు డబ్బులు ఇస్తారని చెప్పగా సరేనని ఎగ్స్ డొనేట్ చేసి డబ్బులు తీసుకుంది. అప్పటి నుండి సులభంగా డబ్బులు వస్తున్నాయి అని మారికొంత మందికి చెప్పి వారితో డొనేట్ చేయించడం ద్వారా కమిషన్ క్రింద డబ్బులు తీసుకునేది. ఈ క్రమంలో హైదరాబాద్ కి చెందిన మహిళ పరిచయమై ఇలా కాకుండా పిల్లలు లేని వారికి పిల్లలను అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని చెప్పడంతో అప్పటి నుండి ఆమె ద్వారా డిల్లీ కి చెందిన ప్రీతి కిరణ్ అనే అమ్మాయిని, అహ్మదాబాద్ కు చెందిన అనిల్ అనే వ్యక్తులను పరిచయం చేసుకుని వారు అక్కడ నుండి విజయవాడకు పిల్లలను తీసుకు వచ్చి సరోజినీ కి లక్ష నుండి రెండు లక్షల రూపాయలకు అమ్ముడం మొదలెట్టారు.సరోజినీ పిల్లలు లేని వారిని/ సంతానలేమితో బాధపడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని వారికి నాలుగు నుండి ఐదు లక్షల రూపాయల వరకు బేరం కుదుర్చుకుని పిల్లలను అమ్ముతుంది. డిల్లీ అహ్మదాబాద్ ల నుండి తీసుకు వచ్చిన పిల్లలను సరోజినీ నున్న పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రకాష్ నగర్ ఏరియాకు చెందిన కోవ్వరపు కరుణ శ్రీ, పెదాల శిరీష పిల్లలను చూసుకునేలాగా, షేక్ ఫరీనా సైదాబీలు ట్రాన్స్ఫోర్ట్ చేసేలాగా మాట్లాడుకున్నారు. అనంతరం వివిధ ఆసుపత్రుల వద్ద పిల్లల కోసం చికిత్సకు వచ్చిన వారికి మాయ మాటలు చెప్పి, సంతానం లేని దంపతులకు విక్రయిస్తున్నట్లు, పిల్లలు లేని జంటలకు, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను అనుసరించడానికి ఇష్టపడని దంపతులకు సరోజినీ పిల్లలను విక్రయించేది. సరోజినీకి గతంలో మేడ్ పల్లి,ముంబాయి లలో పిల్లలను అక్రమంగా విక్రయించిన కేసులలో అరెస్ట్ అయ్యి జైలు కు వెళ్ళింది. గత సంవత్సరం ఆగస్ట్ నెలలో జైలు నుండి విడుదలైన తరువాత కూడా తన ప్రవృత్తిని మార్చుకోకుండా ఈ ఆరు నెలల కాలంలో ఏడుగురు పిల్లలను విక్రయించడానికి వారి వద్ద నుండి కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఆడపిల్లలను రెండు నుండి మూడు లక్షలకు , మగపిల్లలకు నాలుగు నుండి ఐదు లక్షలకు విక్రయించేది. సరోజినీ పిల్లలను ట్రాన్స్ఫోర్ట్ చేయడానికి షేక్ ఫరీనా సైదాబీలను ఉపయోగించేది. ఏలూరు, గుంటూరు పరిదిలోని వారికి నలుగురు పిల్లలను అమ్మింది. మరో ముగ్గురుని అమ్మడానికి చూస్తున్న సమయంలో అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి నాలుగు లక్షల రూపాయలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని సి పి వివరించారు. వీరిపై క్రైమ్ నెంబర్ 78/2025 యు/ఎస్ 143 బి ఎన్ ఎస్ , 81,87 ఆఫ్ జె జె యాక్ట్ గా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్, లా , ఆర్డర్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తోపాటు, డి.సి.పి.లు గౌతమీ షాలి, శ్రీమతి కె.జి.వి.సరిత, ఏ.డి.సి.పి.లు గుణ్ణం రామకృష్ణ , ఏ.శ్రీనివాసరావు , ఏ.సి.పి.లు. శ్రీమతి కె.లతాకుమారి , శ్రీమతి స్రవంతి రాయ్ , ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, పోలీసు వ్యవస్థపై అవగాహన కల్పించిన సీఐ భీమా నాయక్

కనిగిరి మార్చి 1 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సీఐ భీమా నాయక్ ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం, స్వీయ గాయం అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శనివారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ తమ కార్యాలయంలో విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, పోలీసు వ్యవస్థపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చక్కగా చదువుకోవాలని, సైబర్ నేరాలు, సోషల్ మీడియా లపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజారక్షణలో ప్రతినిత్యం పోలీసు వ్యవస్థ ముందు ఉంటుందని తెలియజేశారు. విద్యార్థినిలు ప్రేమ, ఇంస్టాగ్రామ్ రీల్స్ వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. స్టేషన్లోని ఆయుధాలు, లాకప్ గదుల గురించి సీఐ భీమా నాయక్ వివరించారు.

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును సన్మానించిన ఆకుపాటి మిత్రబృందం

కనిగిరి మార్చి 1 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శనివారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడును పామూరు రెండవ ప్రదేశికం ఎంపిటిసి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శనివారం పామూరులో ఘనంగా సన్మానించారు. కనిగిరి ప్రాంతానికి దైవదర్శనం నిమిత్తం అప్పలనాయుడు విచ్చేశారన్న సమాచారం తెలుసుకున్న ఆకు పాటి మిత్రబృందం అప్పలనాయుడు ను ఘనంగా దుశ్శాలతో సత్కరించి పూలమాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, చంద్ర, బ్రహ్మనాయుడు, నరసింహారావు, మాల కొండయ్య, మాధవ, రవి, మణి, వెంకటేశ్వర్లు, కార్తీక్, శ్రీకాంత్, రమణయ్య, తదితరులు ఘనంగా అప్పలనాయుడును, కోప్పల్లి సురేష్ ను సన్మానించారు.

కొనసాగుతున్న ఆక్రమణ బడ్డీల తొలగింపు

అతి త్వరలో బందరు సుందరీకరణ

మచిలిపట్నం మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం నగరంలో గత కొన్ని రోజులుగా నగర సుందరీకరణ పనులల్లో భాగంగా నగర కార్పొరేషన్ అధికారులు ఆక్రమణబడీలను తొలగిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రేవతి సెంటర్లోని ఆక్రమణబడీలను తొలగించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పుర ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ ఆక్రమణకు పాల్పడి రోడ్డు పక్కన మార్జిన్ ఆక్రమించిన బడ్డీలను చట్ట పరిధిలో తొలగిస్తున్నామని వెల్లడించారు.అధికారుల ఉత్తర్వుల ప్రకారమే అన్యక్రాంతమైన రోడ్డు మార్జిన్ పై ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగించామని, నగరం లో ఉన్న బడ్డీలను తొలగించిన అనంతరం ట్రాఫిక్ రద్దీ బాగా తగ్గిందని, ఇదేవిధంగా నగరం అభివృద్ధితోపాటు సుందరీకరణ పై దృష్టి సారించాలని అధికారులను నగర ప్రజలు కోరుకుంటున్నారు. ఆక్రమణ బడ్డిలను తొలగించినందుకు నగర ప్రజలు కొంతమంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే తొలగించిన బడ్డీల వ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. ఆక్రమణ బడ్డిలను తొలగింపుతో అతి త్వరలో సుందరీకరణ చెందిన మచిలీపట్నం చూడబోతున్నామని ఆశగా ఎదురు చూస్తున్నారు నగర ప్రజలు.

అయ్యా! జిల్లా కలెక్టర్ గారూ! ఒక్క సారి అన్ని డివిజన్ లను పరిశీలించండి...

మచిలిపట్నం మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)పురాతనమైన మచిలీపట్నం ను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదం కలిగించాలని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పట్టుదలతో ఉన్నారు. అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజులు ముందుగా ఒక పద్ధతి ప్రకారం రోడ్ల మార్జిన్ లను ఆక్రమించుకొని అనుమతులు లేకుండా పక్కాగా నిర్మాణాలు కట్టి, వ్యాపారాలు చేసుకుంటున్న వారి షాపులను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ముందుగా మెయిన్ రోడ్ లో పలు దుకాణాలను జిల్లా రిజిస్ట్రర్ కార్యాలయ స్థలాలు ఆక్రమించుకొని వ్యాపారం చేసుకుంటున్న బడ్డీలను తొలగించారు. ఇంకా అక్రమ నిర్మాణాలను నగరంలో తొలగించవలసి ఉంది.వారు చేపట్టిన చర్యలు బాగానే ఉన్నాయి. నగరంలో 50 డివిజన్లు ఉండగా ఆ డివిజన్లలో పారిశుద్ధ్యం లోపించింది. పలుచోట్ల రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. అందుకు ఉదాహరణగా నగరంలోని 1వ డివిజన్లో రోడ్లు పాడైపోయాయి. కనీసం తాత్కాలికంగా కూడా మరమ్మత్తులు చేయించలేదు. పారిశుద్ధ్యం పై పూర్తిగా నిర్లక్ష్యం వహించారు పాలకులు. తెల్లవారుజామున 5 గంటలకు డ్యూటీకి వచ్చే పారిశుద్ధ్య కార్మికులు సంబంధిత అధికారి దగ్గర మస్తరు వేయించుకొని ఐదున్నరకు పనుల్లోకి వెళ్లి ఉదయం 10 గంటల వరకు పనిచేయవలసి ఉంటుంది. 10 గంటలకు వెళ్లేటప్పుడు మళ్లీ మస్తరు వేయవలసి ఉంటుంది. అన్ని సవ్యంగానే ఉంటాయి. ఉదయం పనిలోకి వచ్చిన ఒక్కరూ 300 ఇళ్ల బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడం, పిల్ల మురుగు కాలువలను శుభ్రం చేయించడం, రోడ్లను శుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ఉంటుంది. కాగా ఉదయం 10 గంటలకు ఇంటికి వెళ్లిన వారు మధ్యాహ్నం మళ్ళీ 2 గంటలకు డ్యూటీ కి వచ్చి సాయంత్రం 5-6 గంటల వరకు పనిచేయాలి. మధ్యాహ్నం డ్యూటీకి వచ్చినప్పుడు ఇళ్లకు వెళ్లేటప్పుడు మస్తరు వేయాలి. అయితే పారిశుద్ధ్య కార్మికులు డ్యూటీలో ఉన్నప్పుడు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు, అసలు పనులు చేస్తున్నారా? లేదా? అనే దానిపై పర్యవేక్షణ లేదు. ఒకవేళ ఉన్నవారు సక్రమంగా చేస్తున్నారా? లేదా? అని కూడా గమనించవలసిన బాధ్యత ఆ డివిషన్కు చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్కు ఉంటుంది. దీనికి తోడు ఆ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ పర్యవేక్షణ కచ్చితంగా ఉంటేనే ఆ డివిజన్ పరిశుభ్రంగా ఉంటుంది. ఇవన్నీ కొరబడటం వల్లనే డివిజన్లోని పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుది. మచిలీపట్నం నగరపాలక సంస్థ పాలకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధీనంలో ఉండగా ప్రభుత్వం కూటమి (తెలుగుదేశం జనసేన బిజెపి) చేతిలో ఉంది. దీంతో నగరపాలక వర్గం కూటమి ల మధ్య సఖ్యత లేక పోవడం వల్ల పాలన సరైన దారిలో లేదు. మచిలీపట్నం నగరంలో 50 డివిజన్లు ఉన్నాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 44 మంది కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీకి ఐదుగురు, జనసేనకు ఒక కార్పొరేటర్ ఉన్నారు. నగరపాలక సంస్థకు కార్పొరేటర్ల మాట కమిషనర్ కూడా వినిపించుకోవడం లేదు. దీంతో ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు తమ డివిజనల్ గురించి పట్టించుకోవడం మానేశారు. ఆయా డివిషన్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఇంచార్జిల మాటే చెల్లుబాటు అవుతోంది. దీంతో ఆయా డివిజన్ల సచివాలయంలో ఉన్న సిబ్బందిని తమకు అనుకూలంగా ఉన్నవారిని నియమింప చేసుకొని మిగిలిన వారిని కమిషనర్ పై ఒత్తిడి తీసుకొచ్చి బదిలీలు చేయిస్తున్నారు. ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు పదవుల్లో ఉన్న పదవుల్లో లేనివారిగానే ఉండిపోయారు. ఆయా డివిషన్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఇన్చార్జిల మాటే చెల్లుబాటు అవుతోంది. డివిషన్లో వారు ఏం చెబితే అదే జరుగుతోంది. రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తేనే ప్రజలు మెచ్చుకుంటారు. ఇప్పటికైనా ఒకటవ డివిజన్లో ఉన్న గోతుల రోడ్లను పూడ్చడం, చెత్తాచెదారంతో ఉన్న డ్రైలను శుభ్రపరచడం, దోమలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా వాటి నివారణ చర్యలు చేపట్టవలసిన బాధ్యత ఉంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ నగరపాలక కమిషనర్ను వెంటబెట్టుకొని పలు డివిజన్లను పరిశీలించి తీసుకోవలసిన చర్యలను గురించి కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. అయ్యా కలెక్టర్ గారు! నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న మీ ప్రయత్నాలను ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారు. దయచేసి ఒకసారి 1వ డివిజన్ మొత్తాన్ని పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

అగ్నిప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వీఎంసి ఫైర్ ఆఫీసర్స్

విజయవాడ పశ్చిమ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో శనివారం ఉదయం, వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు, వారి సిబ్బందికి అవగాహన కార్యక్రమం కల్పించారు వీఎంసి ఫైర్ సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

నాదెండ్ల పిలుపు

కాకినాడ మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) :ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో ఎస్ బి వెంచర్స్ వద్ద తలపెట్టిన జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పీఏసీ చైర్మన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. స్థానిక కుళాయి చెరువులో ఉన్న గోదావరి కళాక్షేత్రములో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఆధ్వర్యంలో కూడా చైర్మన్ తుమ్మల బాబు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశములో నాదెండ్ల పై వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ 10 సంవత్సరాల పాటు ప్రజలలో ఉంటూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఈరోజు రాష్ట్రంలో ఓ బలమైన పార్టీగా అవతరించడానికి కారణం మన నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో జనసైనికులు మన పార్టీని కాపాడిన విధానం చరిత్రలో నిలిచిపోతుందని కితాబు ఇచ్చారు. అలాగే ఈరోజు దేశవ్యాప్తంగా కూడా జనసేన పార్టీ యొక్క విధి విధానాలను మిగతా రాజకీయ పార్టీలు కూడా ఆచరణలో పెట్టే విధంగా కార్యాచరణ రూపొందించుకుంటున్నారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఫిబ్రవరి 14న జరిగే మన పార్టీ యొక్క ఆవిర్భావ సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి జనసేన నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఈ రాష్ట్ర భవిష్యత్తు జనసేనపై ఎంతైనా ఉందని తెలిపారు. నిష్కలంకమైన మన నాయకుడు పవన్ కళ్యాన్ యొక్క ఆలోచన విధానము ద్వారా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మండల బుద్ధ ప్రసాదు హరి ప్రసాదు తాడేపల్లిగూడెం రాజానగరం నెల్లిమర్ల ఇతర నియోజకవర్గాల శాసనసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా "భవిష్యత్తును ఐఓటీతో నిర్మించడం" పై మూడు రోజుల వర్కుషాప్

విజయవాడ పశ్చిమ మార్చి 1:(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ కొత్తపేట లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్‌టెక్నాలజీ (అటానమస్) కళాశాల కంప్యూటర్ సైన్స్ , ఇంజినీరింగ్ - డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మూడురోజులపాటు నిర్వహించారు. "భవిష్యత్తును ఐఓటీతో నిర్మించడం" అనే ప్రాయోగిక శిక్షణా కార్యక్రమం శనివారంతోవిజయవంతంగా ముగిసింది. ఫిబ్రవరి 27 నుండి మార్చి 1, 2025 వరకు భాస్కరాచార్య ల్యాబ్ 207లోనిర్వహించిన ఈ వర్కుషాప్ ద్వారా విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై విస్తృతమైన అవగాహనకల్పించారు.విద్యార్థుల స్థాయిని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని డాక్టర్‌శర్వణ కుమార్, ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్,డాక్టర్ అక్బర్, డేటా సైన్స్ విభాగాధిపతి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వర్కుషాప్ సుధీర్ రెడ్డి, సెన్స్ సెమీకండక్టర్ అండ్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మంగళగిరి,ఆంధ్రప్రదేశ్ సీఈఓ ముఖ్య వక్తగా వ్యవహరించారు. ఆయన సెమీకండక్టర్ టెక్నాలజీలపై వివరమైనఅవగాహన కల్పించారు. ప్రాక్టికల్ సెషన్ల ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అనుభవాన్ని అందించారు. అదనంగా,సూర్య త్రినాధ్ చోడిశెట్టి, ప్రధాన కార్యనిర్వహణ అధికారి (సీఓఓ), మరియు శరణ్య, సంగీత, శిక్షణార్థులు(ట్రైనీలు), ఎస్ఎస్ఎస్ఐటీ సొల్యూషన్స్ కూడా ఈ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించారు. వారు తమ అనుభవాన్నివిద్యార్థులతో పంచుకుని, పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలపై మార్గనిర్దేశం చేశారు.ఈ వర్క్షాప్లో విద్యార్థులు వివిధ రకాల సెన్సార్లను ఉపయోగించి అనేక ఎల్ ఓ టి ప్రాజెక్టులు రూపొందించారు.ముఖ్యంగా స్మార్ట్ హెరీం ఆటోమేషన్, గ్రీన్హౌస్ మానిటరింగ్, స్మార్ట్ డస్ట్ బిన్, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మానిటరింగ్,హెల్త్ మానిటరింగ్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులను రూపొందించారు. ఈ ప్రాజెక్టులు ఉష్ణోగ్రత, తేమ, అల్ట్రాసోనిక్,మోషన్ డిటెక్షన్, గ్యాస్ డిటెక్షన్ సెన్సార్లు వంటి వివిధ సెన్సార్లను ఉపయోగించి రూపొందించబడ్డాయి.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో డేటా సైన్స్ విభాగం అధ్యాపకులు నవ్య శ్రీ, బుషా, సురేష్,ఫాతిమా తదితరులు కీలక పాత్ర పోషించారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరవీరుల త్యాగం మరువలేనిది

ఇబ్రహీంపట్నం,మార్చి మార్చి 01(వార్తా ప్రభ ప్రతినిధి):-ఇబ్రహీంపట్నం మండలం శక్తి నగర్ లో మాదిగ అమ రవీరుల దినోత్సవం సం దర్భంగా ఎస్సీ వర్గీకర ణ పోరాటంలో అమరులై న మాదిగ అమరవీరులకు ఎ ఎస్ పి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఎ ఎస్ పిజిల్లా ఉపాధ్యక్షులు మొండితోక విజయ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీనియర్ నాయకులు కోట డానియల్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితంగా అతి త్వరలోనే వర్గీకరణ ఫలాలు అందుకోబోతున్నాం అన్నారు వారి ప్రాణ త్యాగాలు. వారి త్యాగాలు గుర్తించి నివాళులు అర్పించాల్సిన బాధ్యత అందరికీ ఉందని గుర్తు చేశారు.త్యాగాలు మరువలేవని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపుడి రామారావు మాదిగ,నందిగామ మండల అధ్యక్షులు మంద యాకోబు మాదిగ,వైసీపీ నాయకులు నల్లమోతు రవిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 14 వ వార్షికోత్సవ వేడుకలు.

పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభ్యులు గాంధీ తదితర ప్రముఖులు



శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శనివారం 14వ వార్షికోత్సవ వేడుకలకు మాదాపూర్ లోని శిల్పకళా ఆడిటోరియం వేదికగా మారింది.ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్,పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,సెంట్రల్ సంగీత్ నాటక్ అకాడమీ అవార్డి చైర్ పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పంజాల,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,శేరి లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,స్థానిక నాయకులు,ప్రముఖులు విచ్చేసారు.ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ విచ్చేసిన ప్రముఖులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాతో సన్మాంచి,మెమోంటోతో సత్కరించారు.అనంతరం సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక,నృత్య,కళా ప్రదర్శనలు విచ్చేసిన అహుతులను,ప్రముఖులను, నాయకులను, తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ఈ 14 సంవత్సరాలలో సాధించిన విజయ ప్రస్థానాలను కొనియాడారు.విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చెయ్యకుండా,వారికీ అర్ధం అయ్యేట్టుగా విద్య భోధన చెయ్యటంలో సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నూతన ఒరవడిని సృష్టించిందని అన్నారు.నేటి రోజులలో అతి తక్కువ ఫీజులతో,ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిచటం అంటే కత్తి మీద సామేనని అన్నారు.కానీ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ విద్యా విధానంలోను,స్కూల్ ఫీజుల విషయంలోను,చరిత్ర సృష్టించిరాని అన్నారు.ముఖ్యంగా అన్ని తరగతి కుటుంబాలకు అందుబాటులో విద్యను అందించాలని,ఎవరికి సాధ్యం కానీ అతి తక్కువ ఫీజులతో,ఉన్నత విద్యను అభ్యసించిన సిబ్బందితో ఈ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నడపటం చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుందని అన్నారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని విచ్చేసిన పెద్దలు ఆకాంక్షించారు.సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు పేరుక రమేష్ పటేల్,ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్,రాజు యాదవ్,శ్రీనివాస్ చౌదరి,మంగళరాపు తిరుపతి, బుడుగు తిరుపతి రెడ్డి,చింతల రాజు యాదవ్,పలువురు ప్రముఖులు,దాదాపుగా 15 వందల మంది విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరులకు ఘనమైన నివాళులు

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు

కుత్బుల్లాపూర్ మార్చి 1 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్ లో మేధ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ...అమరవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేవని వర్గీకరణ సాధించుకున్నామని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని, జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల చైర్మన్ బూదాల విజయభాస్కర్ మాదిగ, అబ్రహం మాదిగ, యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు మాల, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని, ఆటో బలరాం మాదిగ,కె కురుమయ్య, భూమయ్య, సాగర్ మాదిగ,విజయ్ కుమార్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ సురేందర్ మాదిగ,డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, ఎర్రోల్ల కృష్ణ మాదిగ, నరేష్ మాదిగ, ముత్యపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

మల్కాజిగిరి మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టి యు డబ్ల్యూ జే డైరీ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి వేముల శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, టి మాధవరాయుడు, రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతీ మృతి

మరో యువతకి తీవ్ర గాయాలు

కాలేజీకి వెళ్తూ డివైడర్ దాటుతుండగా స్కూటీని ఢీకొన్న కారు

ఇబ్రహీంపట్నం మార్చి 01 (వార్తా ప్రభ ప్రతినిధి):- మండల పరిధిలోని జూపూడి గ్రామం వద్ద కాలేజీకి వెళుతూ స్కూటీ బైక్ డివైడర్ దాటుతుండగా హైదరాబాద్ వైపు నుండి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో స్కూటీ పై వెళుతున్న తాజ్ హఫ్సు (18) అక్కడికక్కడే మృతి చెందింది. మరో యువతీ ఆరుజూ (19) తీవ్రంగా గాయపడింది. గాయపడిన జ్యోతిని విజయవాడ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, ఆమె పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలియ వచ్చింది. యువతులు స్థానిక మెడికల్ వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థునులుగా గుర్తించారు.కారు డ్రైవర్ వేగంగా కారు నడపడంతో స్కూటీని ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంత వాతావరణం లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

కంచికచర్ల: మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు కంచికచర్ల మండలం లో శనివారం ప్రశాంత వాతావరణం లో ప్రారంభమయ్యాయి.కంచికచర్ల మండలంకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇమాక్యులేట్ కాలేజ్, అక్షర జూనియర్ కాలేజ్, కీసరలోని బిజెటి కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 185 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. ఇమాక్యులేట్ జూనియర్ కళాశాలలో 191 మంది గాను 185 మంది హాజరు కాగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. కీసర బిజెటి కళాశాలలో 206 మందికి గాను 199 మంది హాజరుకాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు.అక్షర జూనియర్ కళాశాలలో 295 మందికిగాను 275 మంది హాజరు కాగా 20 మంది గైర్హాజరయ్యారు.పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రంజాన్ మాసంలో ఉర్దూ మీడియం పాఠశాలల పని వేళలు మార్పు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు వినతి

ఇబ్రహీంపట్నం, మార్చి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):- పవిత్ర రంజాన్ మాసంలో ఉర్దూ మీడియం పాఠశాలల పనివేళలను ఉదయం 8:00 గంటల నుంచి 12:30 గంటల వరకు మార్పు చేయాలని ఉమ్మడి కృష్ణా జిల్లా ఉర్దూ జేఏసీ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ మొహమ్మద్ ఇర్ఫాన్, ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఇర్ఫాన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజుకు శనివారం వినతిపత్రం సమర్పించారు. పాఠశాలల పునఃనిర్మాణంలో భాగంగా ఉర్దూ పాఠశాలలను ఆంగ్ల మాధ్యమ పాఠశాల నుంచి పూర్తిగా మినహాయించాలని, యథావిధిగా ఉర్దూ కాంప్లెక్స్ సముదాయాలను కొనసాగించాలని కోరారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉర్దూ ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు డైట్ లో ప్రత్యేక ఉర్దూ విభాగం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో అన్ని క్యాడర్ల మాదిరిగా ఉర్దూ ఎస్జీటీ క్యాడర్ లో కూడా రాష్ట్ర ఉత్తమ అవార్డు ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఫలించిన ప్రజల చిరకాల ఆకాంక్ష

మామునూరు విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ మార్చి 1(వార్తా ప్రభ)ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషికిమామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ. పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న నిబంధనను ఉపసంహరించిందని వారు తెలిపారు., ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు అంగీకరించడం జరిగిందన్నారు. ఈవిమానాశ్రయం నిర్మాణం పూర్తయితే, వరంగల్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందన్నారు. ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగడంతో పాటు పరిశ్రమల స్థాపనకు కూడా ఇది నాంది కానుందని వారుఅన్నారు.

హెల్మెట్ లేకుంటే రూ.1000 జరిమానా- ఎస్సై బి రాజు

కంచికచర్ల మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే నేటి నుండి పెరిగిన జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని కంచికచర్ల ఎస్సై బి రాజు తెలిపారు. మండల పరిధిలోని పరిటాల ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా నడుపు తున్న ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. బి రాజు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకుండా నడిపితే రూ.1000 జరిమానా తో పాటు మూడు నెలలు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే రూ.5000, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తే రూ.1000, ప్రమాదక రమైన డ్రైవింగ్ కు మొదటి సారి రూ.1500, రెండవసారి రూ 10,000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కొత్త జరిమానా విధానాలు తెలుసుకుని ఆదేశాలను పాటించాలని ద్విచక్ర వాహనదారులకు హెచ్చరించారు

కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సేవా ట్రస్ట్ ఉచిత నేత్ర వైద్య శిబిరం

నూజివీడు మార్చి 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)నూజివీడు మండలం, రావిచర్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు చేతులమీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరివీధి కృష్ణ తన తల్లిదండ్రుల పేరిట సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి, నిజమైన పేదలకు వైద్య సేవలు క్షేత్రస్థాయిలో అందజేయడం అభినందనీయమన్నారు. యువ న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవ అందించడమే కాక, సామాజిక సేవలో భాగంగా పేద కుటుంబాలకు వైద్య సేవలను చేరువ చేయడం ప్రశంసనీయమన్నారు. నేటి యువత తిరివీధి కృష్ణ బాటలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి కృష్ణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

లింగంపల్లి డివిజన్లో మౌలిక సదుపాయల కల్పన పనులకు ఆమోదం తెలపండి

-జోనల్ కమిషనర్ కు బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ వినతి

శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లోని పలు రోడ్లు మరియు మసీద్ బండ గ్రామం లోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం చేసి మల్టి లెవెల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు కొరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని శనివారం కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ ప్రాంతంలో రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అని గతంలో కూడా మీకు వినతి పత్రం అందజేశామని మీరు తక్షణమే స్పందించి రోడ్లు మంజూరు చేయవలసిందిగా కోరామన్నారు,అలాగే మసీద్ బండ గ్రామంలోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకుంది,ఆ ప్రాంతంలో ఒక మల్టి లెవెల్ ఫంక్షన్ ఏర్పాటు చేసినచో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కావున ఫంక్షన్ హాల్ కు సరిపడా నిధులు కేటాయించి వీలైనంత త్వరలో పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశామన్నారు,జోనల్ కమిషనర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు ,సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రాజశేఖర్,శివ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భారత నాట్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి,మార్చి 1 (వార్తాప్రభ):మాధాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కథక్ మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎ ంతగానో అలరిం చాయి.బెంగళూరు నుండి విచ్చేసి న కథాకా కళాకారిణి కుమారి అమ్రితా బనెర్జీ కథక్ నృత్య ప్రదర్శనలో శివ వందన, తాల్ ధంగార్,లపక్ ఝాపక్ తుమ్రి అంశాలను ప్రదర్శించి మెప్పించారు.భరతనాట్య ప్రదర్శనలో వంశీ మాధవి బృందం గోపిక,అర్చిష్మాతే,గాయత్రీ,జాహ్నవి మరియు నైనికా అంశాలను పుష్పాంజలి,అలరిపు,దశావతార,తీరు పల్లాండు,తక్కువేమి మనకు,పదం,తిల్లాన ప్రదర్శించి మెప్పించారు.

చదువు ఆడపిల్లల భవిష్యత్తుకు వెలుగు

ఇబ్రహీంపట్నం, మార్చి 1 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. మైలవరం ఐసీడీఎస్ అధికారిని పుష్పలత ఆదేశాలతో జరిగిన కార్యక్రమంలో బాలికలు, ఆడపిల్లలకు చదువు ఆవశ్యకత, బాల్య వివాహాలు, కౌమార దశ, రక్తహీనత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్వాడి కార్యకర్తలు విజయలక్ష్మి, సుచరిత, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రంజక బడ్జెట్ కాదు.. ప్రజా భక్షక బడ్జెట్ ! - సిపిఎం

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ని ప్రవేశపెట్టగా.. ఈ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంలో 3 లక్షల 22 వేల 329 కోట్ల రూపాయలు బడ్జెట్‌ని ఆర్భాటంగా ప్రవేశపెట్టి సామాన్య ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం లేకుండా కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలతో ముందుకు వెళుతుందని సిపిఎం గుడివాడ కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక కామ్రేడ్ సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని విస్మరించారని శతకోటీశ్వరులకు రాయితీలు ఇచ్చి సామాన్యులపై పన్నుల భారాన్ని పెంచే విధంగా ఈ బడ్జెట్ కనిపిస్తోందన్నారు. రానున్న కాలంలో ప్రజలను సమీకరించి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు జరపనున్నామని చెప్పారు. ప్రభుత్వం ఇది ప్రజారంజక బడ్జెట్ అని చెప్పుకుంటుంది కానీ ఆచరణలో ప్రజా భక్షక బడ్జెట్ గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బడ్జెట్లో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల కోసం రూ.950 కోట్ల రూపాయల కేటాయించగా, ఈ బడ్జెట్లో కేవలం రూ.100 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. పాఠశాలకు ఉచిత కరెంటు, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేల ఆర్థిక సహాయం మాత్రమే కొద్దిగా ఊరట కల్పించే అంశాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఫ్రాన్స్, జర్మనీ ,బ్రిటన్, అమెరికా వంటి దేశాల్లో కార్పొరేట్ టాక్స్ 25% నుంచి 35 శాతం వరకు ఉండగా మనదేశంలో మాత్రం 20 శాతమే ఉండటం దారుణమన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ సామాన్యులపై భారాన్ని మోపుతున్న ప్రభుత్వాన్ని ఎండ గడుతూ పెద్ద ఎత్తున పోరాటాలు జరుపవలసిన అవసరం ఉందని ఆర్‌సిపి అన్నారు. ఈ సమావేశంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ వారిచే 3వ జత నేత్రల సేకరణ..

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు సాధ్యమవుతుందని నేత్రదాన ప్రోత్సాహకులు, వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదేమోహన్ బాబు అన్నారు. స్థానిక బేతవోలు శ్రీనగర్ కాలనీకి చెందిన దేశు లోకేశ్వరరావు సతీమణి నాగ సులోచన (55 సం॥లు) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. నాగ సులోచన సోదరుడు కోట సూర్య వెంకట రాము (కపుల్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు) నేత్రదానంపై అవగాహన కలిగిన వారు వెంటనే గాదేమోహన్ బాబు కి తెలియపరచగా వారు ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ సాయి ద్వారా కార్నియాలు సేకరించారు. ఈ సందర్భంగా గాదే మోహన్‌బాబు మాట్లాడుతూ నేత్ర దానంపై అవగాహన కల్పించారు.

సైన్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు..

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక రాజేంద్రనగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రైమరీ బాల బాలికల చేత సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్టు చేశారు. క్లస్టర్ ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాసరావు చిన్నారులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ లు తయారు చేసి ప్రదర్శనలతో మెప్పించారు. టీచర్లు సైన్స్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. 1928 ఫిబ్రవరి 28లో సి.వి రామన్ ఎఫెక్ట్ అనే ప్రాజెక్ట్ కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాలల్లో ఉపాధ్యాయులు వివరించారు. స్టూడెంట్స్ తయారుచేసిన పలు ప్రాజెక్టులను మేళాగా ఏర్పాటు చేశారు. సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయట పడతాయని స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ బీ.వి.కే.సుమంత్, జయ కుమార్ (ఏ.ఓ.) ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పసుపర్తి రంగయ్య బాబు కు ఘన నివాళి

ఆగిరిపల్లి, మార్చి 1 (వార్తాప్రభ) : వడ్లమాను గ్రామం లో పసుపర్తి రంగయ్య బాబు చిత్ర పటానికి పూలు వేసి మాజీ ఎమ్మెల్యే శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నివాళి అర్పించారు. వారి కుటుంబానికి అని విధాలా అండగా ఉంటాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు లిపల్లగాని నరసింహారావు మరియు మండల పార్టీ ప్రెసిడెంట్ బెజవాడ రాంబాబు, సర్పంచులు, ఎం పి టి సి సభ్యులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపద సృష్టి కర్తలు గా విద్యార్థులు ఎదగాలి - యు శివారెడ్డి.

గుంటూరు,మార్చి 1 (వార్తాప్రభ) : స్థానిక టి జె పి యస్ పి జి కళాశాల లో ఈరోజు మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం వారి ఆధ్వర్యంలో "ఎసోటెరిక్ -2025" అంతర కళాశాల ల మేనేజ్మెంట్ & కామర్స్ విద్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యు. శివా రెడ్డి (మేనేజర్ - పబ్లిక్ అఫైర్స్,హిందూస్థాన్ కో కో కోలా బేవెరేజ్ ప్రవేట్ లిమిటెడ్) ముఖ్య అతిధిగా విచ్చేశారు.కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ మేనేజ్మెంట్ మరియు కామర్స్ విద్యార్థులు సంపద సృష్టికర్తలని, ఆలోచనలే పెట్టుబడిగా పెట్టి , అవకాశాలు ఏర్పాటు చేసుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని, విద్యార్థులలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి విషయమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియచేశారు, కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె వి బ్రహ్మం మాట్లాడుతూ మనం ఎప్పుడూ కూడా మన చుట్టూ ఉన్నటువంటి వారికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని, సమాజం లో చాలా అవకాశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి ఆ రంగాలలో రానించాలని చెప్పారు. వివిధ కళాశాల ల నుండి విచ్చేసిన విద్యార్థులకు క్విజ్ మరియు స్టాక్ మార్కెటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.క్విజ్ పోటీలలో ఆర్ వి ఆర్ కళాశాల (చౌడవరం) విద్యార్థులు ప్రథమ స్థానం టి జె పి యస్ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. స్టాక్ మార్కెటింగ్ పోటీలలో టి జె పి యస్ కళాశాల ప్రథమ స్థానం, ఆర్ వి ఆర్ కళాశాల వారు ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు.విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు మెమోంటోలను ముఖ్య అతిధి గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమం లో కన్వీనర్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వర శాస్త్రి, డాక్టర్ . శ్రీనివాస రావు, డాక్టర్ నాగ నిర్మల, డాక్టర్ యు రవి కుమార్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపాలపర్రు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యానికి భరోసా

ఉత్సాహభరిత వాతావరణంలో 1987 పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ముదినేపల్లి,మార్చి 1 (వార్తాప్రభ) : గ్రామ అభివృద్ధికి అండదండలు అందిస్తామని పెదపాలపర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలోని ఈదర శోభనాద్రి చౌదరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1987 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు సమావేశం అయ్యారు. అడిపాడారు. కబుర్లతో కాలక్షేపం చేసారు. అనాడు తరగతిలో చేసిన అల్లర్లను నెమరవేసుకున్నారు. ఇప్పడు ఏవరు ఏస్థాయిలో ఉన్నారన్న దానిపై చర్చించారు. నాటి పదవతరగతి బృందంలోని వారు అన్ని విధాలా సౌకర్యవంతమైన జీవనం గడిపేందుకు పరస్పరం సహకరించుకోవాలని భావించారు. పాఠశాల బాగోగులు చర్చించారు. అక్కడ వసతుల కల్పన పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకపోవటంతో, తమ వంతుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు. రక్షిత మంచినీటి సరఫరా పధకం సక్రమంగా పనిచేయకపోవటం, బస్సు షెల్టర్ పునర్ నిర్మాణం, జాతీయ రహదారి వెంబడి మెక్కలు పెంచటం, నిరుపేద విద్యార్థులకు అర్థిక సాయం వంటివి చర్చకు వచ్చాయి. పూర్వ విద్యార్థి బొప్పన నాగభూషణం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘంతో కలిసి పనిచేయటానికి తమ ఆధ్వర్యంలోని బొప్పన బాబురావు ట్రస్ట్ సిద్ధంగా ఉందని, వ్యయం విషయంలో వెనుకాడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గ్రామఅభివృద్ధిలో భాగస్వామలు అయ్యే విషయంలో ఈదర సీతారామయ్య చొరవ తీసుకోవాలని గ్రామ బాద్యులతో సంప్రదింపులు జరిపి ఏ కార్యక్రమం చేపట్టాలన్న దానిని నిర్ణయించాలని ఈ భేటీ తీర్మానించింది. సీతారామయ్య ఇప్పటికే గ్రామంలో పలువురు నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లింపు, పుస్తకాల పంపిణీ వంటివి చేపడుతుండగా, సమావేశం అభినందనలు తెలిపింది. విదేశాలలో స్థిరపడిన నెక్కంటి వెంకట చౌదరి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమెరికా ప్రయాణం శ్రేయస్కరం కాదని, అయితే పూర్తి స్థాయి డాక్యుమెంటేషన్ తో వచ్చే వారికి ఇబ్బందులు లేవని వివరించారు. కార్యక్రమంలో బొప్పన శ్రీనివాస్, రామ్ మోహన్, వేణు గోపాల్, నాగేంద్రబాబు, సంకురాత్రి శ్రీను, జగన్నాధం, బొప్పన రవికుమార్, ఉమ, ఉష, నాగలక్ష్మి, లక్ష్మి రాణి, రమ, శ్రీదేవి, పద్మ, రంగనాయకమ్మ, లక్ష్మి కుమారి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాం

- అవకతవకలకు ఆస్కారం లేకుండా తనిఖీలు చేస్తున్నాం
- భూముల రీసర్వే ప్రక్రియ ను సజావుగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

జి.కొండూరు,మార్చి 1 (వార్తాప్రభ) : ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా పెట్టామని ,ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జి.కొండూరు గ్రామంలో మూడో నంబర్ చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ లక్ష్మీశ శనివారం తనిఖీ చేశారు. లైసెన్సు, ఆన్‌లైన్ ప్రకారం స్టాక్ వివరాలు, సరుకు నాణ్యతతో పాటు డీలరు సక్రమంగా రికార్డులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. ఎండీయూ-6 వాహనం ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందజేసే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లు, ఎండీయూ ఆపరేటర్ల కార్యకలాపాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని 957 రేషన్ దుకాణాలను, ఏడు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టడం జరుగుతోందన్నారు. పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు ప్రతినెలా 20 దుకాణాలను తనిఖీ చేయాల్సిందేనన్నారు.తహసీల్దార్లు నెలకు అయిదు దుకాణాలను తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. పౌర సరఫరాల డీఎం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేయాలన్నారు.

రీసర్వే ప్రక్రియ ను సజావుగా నిర్వహించాలి: రీసర్వే ప్రక్రియ ను సజావుగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.శనివారం జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు గ్రామంలో కలెక్టర్ లక్ష్మీశ పర్యటించి భూముల రీసర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు ఏ మేరకు జరుగుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీసర్వే విషయమై వారికి గల అనుమానాలు నివృత్తి చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తప్పనిసరిగా తెలియచేయాలన్నారు. గ్రామంలో జరిగే రీసర్వే వివరాలను ఎప్పటి కప్పుడు రైతులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు.రీసర్వే చేయడం ద్వారా రైతులకు ఏవిధమైన కచ్చితమైన కొలతలతో ముస్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. గోపి, ఏడి సర్వే,మండల సర్వేయర్ బసవారావు, వీఆర్వో పావని తదితరులు ఉన్నారు.

నాటు సారాకు దూరంగా ఉండండి

- కప్పలదొడ్డిలో ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు

పెడన,మార్చి 1 (వార్తాప్రభ) : నాటు సారాకు ప్రజలు దూరంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ పిలుపునిచ్చింది. పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో శనివారం నాడు నాటు సారా పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవోదయ 2.0 పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పరసా వెంకటేశ్వరమ్మ నాటు సారా వల్ల కలిగే దుష్పరిమాణాలను వివరించారు. ఇటువంటి సామాజిక రుగ్మతలను సమాజం నుంచి పారతోలాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సయిజ్ సిబ్బంది ఉష వసంత్ వినోద్ గ్రామ మాజీ సర్పంచ్ కట్టా మునీశ్వర రావు పాల్గొన్నారు

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు..

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : పట్టణంలో ఐదు కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాలలో 477, అక్కినేని నాగేశ్వరావు కళాశాలలో 485, కేటీఆర్ మహిళా కళాశాలలో 416, ఆర్.కె జూనియర్ కాలేజీలో 285, నారాయణ జూనియర్ కాలేజీలో 355 మంది మొత్తంగా 2318 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాయనున్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ఆయా కళాశాలలకు విద్యార్థులు ఉదయం 7 గంటల నుండి చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోని విద్యార్థులకు అనుమతిలిచ్చారు. పరీక్ష హాల్‌లోని సెల్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరములు నిషేధించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. సోమవారం నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నయి.

5న ఎఎన్ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : ఈ నెల 5వ తేదీన స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో దీవిస్ లాబొరేటరీస్,హైదరాబాద్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐటిఐ వాళ్ళకి ట్రైనీ హేల్పెర్ గా, బిఎస్సి కెమిస్ట్రీ మరియు "బి" ఫార్మసీ, బి.టెక్. కెమికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ వారికి ట్రైనీ సూపర్‌వైజర్ గా మరియు ఎం.ఎస్.సి. ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. ఏనలిటికల్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. మైక్రోబయాలజీ, ఎం.ఫార్మసీ ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ, ఎం.ఫార్మసీ ఎనాలిసిస్/క్యూఎ/ఆర్.ఎ. వారికి గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌గా ఉద్యోగావకాశాలు వున్నాయని తెలిపారు. పైన చెప్పబడిన కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు, ఆఖరి సెమిస్టర్‌లో సబ్జక్ట్స్ పాస్ కాని వారు సైతం ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు యొక్క వయస్సు 21 నుంచి 25 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఈ జాబు మేళాకు హాజరయ్యే విద్యార్థులు, నిరుద్యోగ యువత ఫార్మల్ డ్రెస్, బయోడేటా, ఆధార్ కార్డు ఒరిజినల్, ఫొటోస్టాట్ కాపీ, అర్హత కలిగిన అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫొటోస్టాట్ కాపీలను, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొనిరావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్ కుమార్ తెలిపారు.

నూజివీడు త్రివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

నూజివీడు,మార్చి 1 (వార్తాప్రభ) : నూజివీడు త్రివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ సెంటర్ ను నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సేవ్యా నాయక్ ప్రారంభించారు. అనంతరం త్రివిధ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సర్ సివి రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. సివి రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ సెంటర్ లో విద్యార్థులకు బీర్లా సైన్స్ సెంటర్, విశ్వేశ్వరయ్య సైన్స్ సెంటర్ లో ఉన్నటువంటి అత్యుత్తమ సైన్స్ పరికరాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వీటి ద్వారా విద్యార్థులు సైన్స్ సూత్రాల ఆధారంగా పని తీరు తెలుసుకుని, సైన్స్ పట్ల ఆసక్తి కనపర్చి భవిష్యత్తులో దేశాభివృద్ధికి తోడ్పడతారన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శనలను ఉప విద్యాశాఖ అధికారి నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తిలకించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థుల ప్రదర్శనలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందించారు.

ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం, కీర్తిరాయిని గూడెం గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి కె.ధనలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త-పొడి చెత్త ను సేకరిస్తున్న పారిశుధ్య కార్మికులు

-మైలవరం,మార్చి 1 (వార్తాప్రభ) :

వైసీపీ కార్యాలయంలో ఘనంగా కన్నమాల శామ్యూల్ పుట్టినరోజు వేడుకలు..

పెనుగంచిప్రోలు,మార్చి 1 (వార్తాప్రభ) : జగ్గయ్యపేట పట్టణం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామం కు చెందిన వైసిపి సీనియర్ నాయకులు రాష్ట్ర ఎస్ సి విభాగం రాష్ట్ర కార్యదర్శి కన్నమాల శామ్యూల్ పుట్టినరోజు సందర్భంగా వారి చేత కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జగ్గయ్యపేట నియోజకవర్గ వై ఎస్ ఆర్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ నిండు నూరేళ్లు అయ్యురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, అన్నింటా ముందు వుండాలని, అందరికి సహాయం చేస్తూ, మంచిని పది మందికి పంచుతూ, మంచిగా వుండాలని కొరుకుంటూ, ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి, రవి..పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ జున్సీసా- ఫిరోజ్ ఖాన్, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, జిల్లా కార్యదర్శి రూపుల నాయక్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, బద్దు నాయక్, నరసింహారెడ్డి, మన్నెప్పారావు, నరసింహారెడ్డి పట్టణ వాలంటీర్ విభాగ అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, దార్ల ప్రసన్న కుమార్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

46 నకిలీ మద్యం బాటిళ్ళ స్వాధీనం

● ఇరువురు అరెస్టు

కాకినాడ,మార్చి 1 (వార్తాప్రభ) : ఖాళీగా ఉన్న మద్యం సీసాలో స్థానిక మద్యాన్ని నింపుతూ విదేశీ మద్యం అంటూ విక్రయాలు చేస్తున్న ఇరువురుని అరెస్ట్ చేసి వారి నుండి 46 మద్యం బాటిళ్ళను కాకినాడ త్రీ, క్రైమ్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను త్రీటౌన్ సీఐ కెవిఎస్ సత్యనారాయణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సాంబమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ సలీం భాషా, కాకినాడ బ్యాంక్ పేటకు చెందిన శీలం రామకృష్ణలు గత మూడు నెలల నుంచి డబ్బు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిల్లను సేకరించి కాకినాడలో దొరికే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మందును నింపి విదేశీ బాటిళ్ళంటూ ఎక్కువ నగదుకు అమ్మేవారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాము నిఘాను ఏర్పాటు చేయగా ఈ విషయం తమ దృష్టికి రావడంతో వారిద్దరిని శుక్రవారం బ్యాంకు పేటలో అరెస్ట్ చేసామని సిఐ సత్యనారాయణ చెప్పారు. అరెస్ట్ చేసిన ముద్దాయిలను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ త్రీ టౌన్ లాండ్ ఆర్డర్ ఎస్సై కే విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 31వ తేదీ లోపు పన్నులను చెల్లించండి

● మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు

గుడివాడ,మార్చి 1 (వార్తాప్రభ) : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి ముగియనుందని, పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, కుళాయి పన్నులను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం, ఇతర శెలవు దినాల్లో కూడా పురపాలక సంఘం కార్యాలయంలో పన్నుల వసూళ్ళ కౌంటర్ తెరిచే ఉంటుందని, పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు.

జోయాలుక్కాస్ పునరుద్ధరించబడిన షో రూమ్ ప్రారంభం

కాకినాడ, మార్చి 1 (వార్తాప్రభ) : కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న జోయాలుక్కాస్ బంగారు నగల దుకాణాన్ని పూర్తిగా పునరుద్ధరించిన దుకాణాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన బంగారు వస్తువులు వివిధ మోడల్లో తయారవడం జోయాలుక్కాస్ ప్రత్యేకమైన డిజైన్లలో లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులతోపాటు జోయాలుక్కాస్ యాజమాన్యం పాల్గొన్నారు.

కట్టుబడిపాలెం గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

● ప్రతి ఇంటి నుంచి తడి చెత్త -పొడి చెత్త సేకరణ

జి.కొండూరు,మార్చి 1 (వార్తాప్రభ) : శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త -పొడి చెత్తను పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్నారు. డ్రైనేజీలలో చెత్తను తొలగిస్తున్నారు.రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యదర్శి రామచంద్రరావు శనివారం దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.తడి చెత్త -పొడి చెత్తను సేకరించి వర్మీ కంపోస్ట్ తయారీకి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి వెల్లడించారు.

రేషన్ పంపిణీ ని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అప్పారావు.. కట్టుబడిపాలెం గ్రామంలో ఎండియు వాహనాల ద్వారా జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి అప్పారావు శనివారం పరిశీలించారు.గ్రామంలో అక్రమం గా రేషన్ కొనుగోళ్ళు జరుగుతున్నాయా ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే తెలియజే యాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అంతకుముందు ఆయన గ్రామంలో పెన్షన్ల పంపిణీ ని పరిశీలించారు. పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి నగదు అందజేశారు.గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లాజరు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే ను ప్రారంభించిన డాక్టర్ శివ రామ కృష్ణ

హనుమాన్ జంక్షన్, మార్చి 1 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు నేషనల్ సైన్స్ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో నందిని హోస్పిటల్స్ డాక్టర్ పి.శివరామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని నేషనల్ సైన్స్ డే ను ప్రారంభించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మానవుని జీవితం సైన్స్ మీద ఆధారపడి ఉందని ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ లో మెళుకువలు నేర్చుకొని సర్ సి.వీ.రామన్, సర్ ఏపీజే అబ్దుల్ కలాం అంతటి గొప్ప వారిలా తయారు కావాలని దేశానికీ తల్లి దండ్రులకు మంచిపేరు తేవాలని, గురువులను మరియు పెద్దలను గౌరవించాలని అన్నారు. సైన్స్ యెడల విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు.ఈ నేషనల్ సైన్స్ డే లో విద్యార్థిని విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు మరియు వర్కింగ్ మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి.ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ తో విద్యార్థిని విద్యార్థులు చేసిన నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అఫ్ నారాయణ స్కూల్స్ కృష్ణాజిల్లా డి సత్తి రెడ్డి, సౌత్ కోస్టల్ ఆర్ అండ్ డి హెడ్స్ యస్.సింహాద్రి (ఈ.టెక్నో) పి.వాణి (ఈ చాంప్స్), మరియా పాట్రిక్ (ఈ.కిడ్స్), జోనల్ కోఆర్డినేటర్స్ జవ్వాది. వీరాంజినేయులు (ఈ.టెక్నో) , గోగులమూడి. లియోనీ (ఈ చాంప్స్) , బూసి. సరళ అలీషా (ఈ.కిడ్స్), పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ కుమార్ , అకాడమిక్ డీన్ ఆర్ . దుర్గా శంకర రావు , వైస్ ప్రిన్సిపల్స్ బుడుపుల హవీలా గ్రేస్, షేక్ .రేష్మ, సైన్స్ ఉపాధ్యాయులు ,పిల్లబోయిన పంగిడేశ్వర రావు, తాడేపల్లి ఆశాలత, పొలిమెట్ల శశికళ, ఏమినేని అనూష, పెరవరపు. కోటేశ్వరమ్మ, అడ్మిన్స్ట్రేటివ్ ఆఫీసర్ కొత్తూరి.శ్యామ్ ప్రసాద్, మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల 150 వార్షికోత్సవ ఏర్పాట్లకు సమావేశం

అమలాపురం,మార్చి 1 (వార్తాప్రభ) : అమలాపురం పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఏర్పాటై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 150వ వార్షికోత్సవం జరగటం కోసం ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు అధ్యక్షతన 1974వ 10 వ తరగతి పూర్వ విద్యార్థులు అమలాపురంలో శనివారం సమావేశయ్యారు... ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సూర్యనారాయణ రావు మాట్లాడుతూ 1875లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభమైందని ఇప్పటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారీగా ఉత్సవాలు జరపడానికి ఈ సంవత్సరం జూన్ నెలలో వార్షికోత్సవం జరిపేటట్లు ఏర్పాట్లను పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ముఖ్య అతిథిగా పిలవడానికి నిర్ణయించినట్లు ఆయన ఆమోదం మేరకు జూన్ నెలలో తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖులను, విద్యావేత్తలను,పూర్వ విద్యార్థులను, ప్రముఖులను ఎందరినో ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను త్వరలోనే ఆహ్వాన కమిటీ వేసి భారీ ఏర్పాట్లు చేయడానికి ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని ఎమ్మెల్సీ తెలిపారు.సమావేశం అనంతరం 1974వ సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు ఎమ్మెల్సీ సూర్యనారాయణ రావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మట్టపర్తి నాగేంద్ర,పూర్వ విద్యార్థులు శిష్ట రామ గోపాలం,మంగిపుడి సత్యప్రసాద్,వటనేని రమణ, పెదమల్లు రామారావు తదితరులు పాల్గొన్నారు.

అపోలో ఆశీర్వాద్ పథకం వృద్ధులకు ఎంతో మేలు - కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ, మార్చి 1 (వార్తాప్రభ) : అపోలో ఆసుపత్రి ప్రవేశ పెట్టిన ఆశీర్వాద్ పథకం పిల్లలు ఎక్కడో దూరంగా ఉన్న ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. శనివారం అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో ఆశీర్వాద్ పథక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పథకం సంబంధించి అపోలో రీజనల్ సీఈవో సుబ్రహ్మణ్యం వివరించారు. నడవలేని కదలలేని స్థితిలో ఉన్న వృద్ధులకు టెలి మెడిసిన్, టెలికాలర్ ద్వారా తెలుసుకొని వారికి వైద్య సహాయం అందించవచ్చన్నారు. ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ పథకం విదేశాల్లోనూ దూరంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు తాను కాకినాడలో పనిచేస్తున్నా కడపలో ఉన్న తన తల్లిదండ్రులు అనారోగ్యంనకు గురైతే వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఈ పథకం అలాంటి వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటికి వెళ్లి వైద్యం అందించడం ద్వారా వారు ఎటువంటి అనారోగ్యం గురయ్యారో తెలుసుకొని వైద్యంతో నయం చేసేందుకు మేలు కలుగుతుందని కలెక్టర్ చెప్పారు. అనంతరం అపోలో ఆశీర్వాద్ బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు అపోలో ఏవో ఐవి రమణ, మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, సిబ్బంది హాజరయ్యారు.

మార్షల్ హై స్కూల్ లో సైన్స్ స్పేర్

సామర్లకోట,మార్చి 1 (వార్తాప్రభ) : మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై నేడే చేర్పించండి.సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో మార్షల్ హై స్కూల్ నందు సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ప్రతి తరగతుల వారీగా వారి మేధస్సుకు సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేసి స్కూల్ కి విచ్చేసినటువంటి తల్లితండ్రులకు అతిథులకు వివరించారు.ఈ సైన్స్ డే పురస్కరించుకుని మార్షల్ హై స్కూల్ 2005 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. అని ఈ సందర్భంగా కరస్పాండెంట్ వల్లూరి నోవాహు ప్రిన్సిపాల్ వల్లూరి మంజుల. మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని మంచి నైతిక విలువలు కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాలనీ.ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని ఉద్దేశంతో స్థాపించడం జరిగిందని. పేద విద్యార్థిని విద్యార్థులకు కులమత వర్ణ భేదం లేకుండా ప్రతి విద్యార్థిని మంచి పౌరులుగాను నైతిక విలువలతో కూడిన క్వాలిటీ విద్య అందించాలని, తల్లిదండ్రులకు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా బాల్యం నుండే అవగాహన కలిగించాలని అనే ఉద్దేశంతో ఈ పాఠశాలను స్థాపించడం జరిగిందని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన కంప్యూటర్ ఎడ్యుకేషన్. నిరంతరం సీసీ కెమెరా పర్యవేక్షణ.దూర ప్రాంతం నుండి వచ్చే వారికి బస్సు వ్యాన్ సౌకర్యం కలదని నోవాహు మంజుల మీడియాకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎస్ రజిని. డి ఎ.రాజు సందీప్ ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - ఆత్కూరు

టెండరు ప్రకటన

తేది : 01-03-2025.

యన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, ఆత్కూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా ది.01.04.2025 నుండి 31.03.2026 వరకు) సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 10-03-2025 గురువారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	రక్షిత మంచినీటి సరఫరా (1)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.500/-
2)	వీధి లైట్ల రిపేరు (1)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.500/-

నోట్ :-

1. గతములో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.

సం/-శ్రీమతి పి.జయనాగవీణ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, ఆత్కూరు

సం/- జి.శ్యామ్ సుందర్
కార్యదర్శి
గ్రామ పంచాయితీ, ఆత్కూరు

బడ్జెట్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుంది - చింతల సీతారామయ్య ...

పెనుగంచిప్రోలు,మార్చి 1 (వార్తాప్రభ) : సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యం గా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య తెలిపారు, రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్ గా చింతల అభివర్ణించారు. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ స్వర్ణాంధ్ర 2047 విజన్లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో సహేతుక కేటాయింపులు జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కోసం, తల్లికి వందనం పథకం కోసం భారీగా నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి, దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు, అత్యంత కీలకమైన జలవనరుల శాఖకు నిధులు కేటాయించటం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల భవిష్యత్ను తీర్చిదిద్దే కీలకమైన విద్యాశాఖకు, ఎస్సీల సంక్షేమానికి, ఎస్టీల సంక్షేమానికి, మైనారిటీ సోదరుల కోసం కోట్లాది రూపాయలు బడ్జెట్లో కేటాయించారన్నారు. ప్రజలందరి సహకారంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ ను సాకారం చేసుకునే దిశగా ఈ బడ్జెట్ ఉండటం శుభపరిణామం అని చింతల తెలిపారు. ఇంతటి ప్రజారంజక బడ్జెట్ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి నారా లోకేష్ కు చింతల సీతారామయ్య ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

సేవా కార్యక్రమాల్లో రంగన్నగూడెం కృష్ణాజిల్లాకే ఆదర్శం

● రంగన్నగూడెంలో జరిగిన మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, పుస్తకాల పంపిణీ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న లయన్స్ జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిదులు

హనుమాన్ జంక్షన్,మార్చి 1 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు కృష్ణాజిల్లాకే ఆదర్శమని లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి పేర్కొన్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామంలో తన అధికార పర్యటనలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతిలో మెరిట్ విద్యార్థులైన మండపాటి పూర్ణజ్యోతి, దారం కమిలిని లకు ఆళ్ళ సావిత్రమ్మ మెమోరియల్ మెరిట్ స్కాలర్ షిప్ క్రింద ఒక్కో విద్యార్థికి రు.10,000 లు నగదు రూపేణా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి చేతులమీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ ఆళ్ళ సౌమ్య సౌజన్యంతో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి మాట్లాడుతూ రంగన్నగూడెం గ్రామంలో సీనియర్ లయన్స్ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆధ్వర్యంలో రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తరపున మినరల్ వాటర్ ప్లాంటును ఎన్.ఆర్.ఐ ల సహకారంతో నిర్వహిస్తూ అత్యాధునిక సౌకర్యాలతో ఎనీటైమ్ వాటర్ (ఎ.టి.డబ్ల్యు) ద్వారా లబ్ధిదారులకు కార్డు ఇచ్చి 20 లీటర్లు మంచినీరు కేవలం రు.5 లకే గ్రామస్థులకు అందుబాటులోకి తేవటం చాలా మంచి విషయమన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు లయన్స్ జిల్లా అదనపు కేబినెట్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గ్రామంలోని ఎన్.ఆర్.ఐ లు ఇతర రాష్ట్రాల్లో స్థిరపడ్డ ప్రముఖుల సహకారంతో రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తరపున ప్రతి సంవత్సరం మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు, గ్రామంలో యువతకు శిక్షణ, ప్రాథమికోన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అట్లాగే గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం క్యాష్ కౌంటర్, లాకర్, గోడౌన్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సేకరణ కౌంటర్, గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛతా కార్యక్రమాలను పరిశీలించి వాటి నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయంలో జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి ముత్యాల రామారావు, లయన్స్ గాట్ వైస్ చైర్మన్ పెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు మొక్కలను నాటారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188